సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

మంగళవారం • 1 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 157 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



నవ్యాంధ్రలో చారిత్రాత్మక ఘట్టం



రెండుగా మారిన హైకోర్టు
నేడు తెలంగాణ, ఆంధ్ర చీఫ్ జస్టిస్‌ల ప్రమాణం
హైకోర్టు విభజనపై అత్యవసర విచారణకు 'సుప్రీం' నో

ప్రత్యేక ప్రతినిధి



నవ్యాంధ్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి. ప్రవీణ్‌కుమార్

నూతన సంవత్సరం మొదటి రోజునే రెండు తెలుగు రాష్ట్రాలలో ఓ చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కానుంది అరవై రెండేళ్ల పాటు కలసి ఉన్న హైకోర్టు రెండుగా మారుతున్న కీలక సందర్భానికి మంగళవారం వేదిక కానుంది. ఈ మేరకు కేంద్రం ఈ నెల 26న గెజిట్ నోటిఫికేషన్ దాఖలు చేసిన సంగతి విధితమే. రెండు రాష్ట్రాల హైకోర్టులకు ప్రత్యేకంగా ప్రధాన న్యాయమూర్తులను నియమిస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఉత్తర్వులను జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సి ప్రవీణ్‌కుమార్ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అదే విధంగా, తెలంగాణా హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ టిబిఎన్ రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు. మంగళవారం రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ ఇద్దరి చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. మంగళవారం ఉదయం 8.30కి తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ తరువాత పదకొండున్నర గంటలకు ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ ప్రవీణ్‌కుమార్ బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇక, ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా ఎస్‌వి భట్టి, ఎవి శేషసాయి, ఎ రామలింగేశ్వరరావు, ఎం సీతారామమూర్తి, ఎ శంకర్‌నారాయణ, జి శ్యామ్‌ప్రసాద్, జె ఉమాదేవి, ఎన్ బాలయోగి, టి రజని, డివిఎస్‌ఎస్ సోమయాజులు, కె విజయలక్ష్మి, ఎం గంగారావు నియమితులయ్యారు. ఇక, తెలంగాణా హైకోర్టులో న్యాయమూర్తులుగా జస్టిస్ సివి నాగార్జునరెడ్డి, పివి సంజయ్ కుమార్, ఎంఎస్ రామచంద్రరావు, ఎ రాజశేఖరరెడ్డి, పి నవీన్‌రావు, చల్లా కోదండరామ్,

మిగతా 2లో

ఉద్వేగభరితమైన క్షణాలు

ఇదిలా ఉండగా, ఆరున్నర దశాబ్దాలుగా కలసిమెలసి ఉన్న ఆంధ్ర, తెలంగాణా న్యాయమూర్తులు, న్యాయవాదులు విభజన నేపథ్యంలో మంగళవారం నుంచి రెండుగా విడిపోతున్నాయి. దీంతో, సోమవారం హైకోర్టు ప్రాంగణమంతా ఉద్వేగభరితంగా మారింది. ఒకవైపు ఏపీ హైకోర్టు తరలింపు ప్రక్రియ ప్రారంభమైంది. హైకోర్టులో లాయర్లు, సిబ్బంది హడావుడి నెలకొంది. సిబ్బంది, ఫైళ్లను తరలించేందుకు 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఏపీ లాయర్లకు.. తెలంగాణ లాయర్లు వీడ్కోలు పలికారు. ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు కార్యకలాపాల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. హైకోర్టు కార్యకలాపాలకు, జడ్జిలు, అధికారుల వసతికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. జనవరి 1వ తేదీన

మిగతా 2లో



పోలీసుల అదుపులో అనంతలక్ష్మి దంపతులు
మలేషియాలో ఉద్యోగాల పేరిట టోకరా
గతంలో సంస్థ పార్టనర్ లోకేశ్వరరావు ఆత్మహత్య

విశాఖ(క్రైం), న్యూస్‌లీడర్: మలేషియా ఉద్యోగాలు పేరిట పలువురు నిరుద్యోగులకు మోసగించిన ఆరోపణలపై గాజువాక ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు, ఆదిత్య వెల్డింగ్ ట్రైయినింగ్ సెంటర్ (ఇనిస్టిట్యూట్) నిర్వాహకురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, ఆమె భర్త వెంకటేశ్వర్లు(చంటి)లను దువ్వాడ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇనిస్టిట్యూట్‌లో పనిచేస్తున్న కొందరు సిబ్బందిని,

మిగతా 2లో

ఐదుగురు బీటెక్ విద్యార్థుల దుర్మరణం

గుంటూరు: జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు సోమవారం దుర్మరణం పాలయ్యారు. లాలుపురం దగ్గర హైవేపై ఓ కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఈ విద్యార్థులు ఆర్‌వీఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్నారని పోలీసులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం కాలేజీ నుంచి విజయవాడ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం మృతదేహాలను ఆసుపత్రికి తరలించనున్నట్లు పేర్కొన్నారు.


బంగ్లాదేశ్ ఎన్నికలలో షేక్ హసీనా సంచలన విజయం



ఢాకా: బంగ్లాదేశ్‌లో నిన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికార ఆవామీ లీగ్ (ఏఎల్) పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఈ మేరకు బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం సోమవారం అధికారికంగా ఫలితాలు ప్రకటించింది. అవామీ లీక్ నేతృత్వంలోని అధికార కూటమి మహాజోట్ (మహా కూటమి) 288 స్థానాలు కైవసం చేసుకోగా.. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ సారథ్యంలోని ప్రతిపక్ష జయ ఓయిక్యా ఫ్రంట్‌కు కేవలం ఏడు స్థానాలు మాత్రమే దక్కాయి. కాగా బ్రాహ్మన్బారియా-2 నియోజకవర్గం ఫలితాలపై ఈసీ స్టే విధించింది. ఓ అభ్యర్థి మ ృతి చెందడంతో గైబంధ నియోజవర్గంలో కూడా ఎన్నికలు వాయిదా పడ్డాయి. కాగా మహాకూటమిలో షేక్ హసీనా నాయకత్వంలోని ఒక్క అవామీ లీగ్ పార్టీనే 259 స్థానాలు కైవసం చేసుకోవడం గమనార్హం. మరో మిత్రపక్షం

మిగతా 2లో

జగమేమాయ!



నూతన సంవత్సర శుభాకాంక్షలు.. అలాగే డ్రంకెన్‌డ్రైవ్,సిగ్నల్‌జంపింగ్, సీటబెల్ట్ పెట్టుకోనిదానికి చలానాలు అందుకోండి సార్..!

సంచలన వార్తాపత్రిక

లీడర్

క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | మంగళవారం 1-1-2019

షేక్ హసీనా సంచలన విజయం

(మొదటిపేజీ తరువాయి)

'జాతీయ పార్టీ' 20 స్థానాల్లో విజయం సాధించింది. స్వతంత్రులు మూడు స్థానాలు గెలుచుకోగా, వర్కర్స్ పార్టీకి మూడు, జాతీయ సమాజ్ తాంత్రిక్ దళ్ (జేఏఎస్‌ఏడీ), బికల్పధార, గణ ఫోరమ్ పార్టీలు రెండేసి స్థానాలు దక్కించుకున్నాయి.

ఉద్వేగభరితమైన క్షణాలు

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టు చీఫ్ జస్టిస్, ఇతర జడ్జిల ప్రమాణ స్వీకారానికి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాట్లు చేశారు. హైకోర్టు కార్యాలయం కోసం ఎంజీ రోడ్డులోని ఏపీఏటీ భవనంలో 10,000 చదరపు అడుగులు కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ ఉత్తర్వులు ఇచ్చారు. దీనిలో ఫర్నీచర్ సమకూర్చాలని సీఆర్‌డీఏను ఆదేశించారు. హైకోర్టు కార్యకలాపాలకు అవసరమైన కంప్యూటర్లను సమకూర్చాలని ఐటీ శాఖను ఆదేశించారు. హైకోర్టు జడ్జిలు, రిజిస్ట్రార్లకు నోవోటెల్ హోటల్‌లో వసతి ఏర్పాటు చేయాలని ప్రోటోకాల్ డైరెక్టర్‌ను ఆదేశించారు. ఇతర న్యాయ శాఖ అధికారులకు స్టేట్ గెస్ట్‌హౌస్ లో వసతి ఏర్పాటు చేయనున్నారు. కాగా, నలభై కార్లలో న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, ఇతర ముఖ్య సిబ్బంది విజయవాడకు సోమవారం మధ్యాహ్నం బయల్దేరి వెళ్లగా, మిగిలిన సిబ్బందిని తీసుకువెళ్లేందుకు నాలుగు గరుడ ఏసీ బస్సులను ఏపీ ప్రభుత్వం సమకూర్చిపెట్టింది. మొత్తం మీద కోలాహలమైన వాతావరణంలో ఈ తరలింపు జరిగింది.


పోలీసుల అదుపులో అనంతలక్ష్మి దంపతులు

(మొదటిపేజీ తరువాయి)

మరి కొందర బయటవారిని మలేషియాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఆకర్షణీయమైన వేతనాలు, సౌకర్యాలు వుంటాయని నమ్మపలికి ఒక్కొక్కరి నుంచి లక్ష రూపాయలు చొప్పున వసూళ్లు చేసి వారిని మోసగించినట్టు బాధితులు ఆరోపించిన విషయం తెలిసిందే. విశాఖ నగరం నుండి ఎనిమిది మంది నిరుద్యోగులు మలేషియా వెళ్లి అక్కడ అష్టకష్టాలు పడి, తిరిగి విశాఖచేరుకొని దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలో దిగారు. ఈమేరకు పోలీసులు అనంతలక్ష్మి, వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. అయితే ప్రాథమిక విచారణలో పలు కీలకమైన విషయాలు బయటకొస్తున్నాయి. గతంలో ఆదిత్య వెల్డింగ్ ట్రైయినింగ్ సెంటర్ (ఇనిస్టిట్యూట్) లో అనంతలక్ష్మి, వెంకటేశ్వర్లుతో పాటు పార్టనర్‌గా పి.లోకేశ్వరరావు (35) వుండేవారు. అయితే చాలా మంది నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగాలు పేరిట గాలం వేయడం వారి నుంచి పెద్ద మొత్తాల్లో వసూళ్లు చేసి, ఆ తరువాత విదేశాలకు పంపి మోసగించి సంఘటనలు అనేకం వున్నట్టు తెలియవచ్చింది. అయితే అనంతలక్ష్మి, వెంకటేశ్వర్లు స్థానికంగా రాజకీయ నాయకులుగా చలామనీ అవుతుండడంతో వారి జోలికి ఎవరూ వెళ్లకుండా బాధితులంతా లోకేశ్వరరావునే ఆశ్రయించడం, అనంతలక్ష్మి దంపతులు చేసినమోసానికి ఆయన బాధితులు నుండి ఒత్తిడి ఎదుర్కొంటున్న పరిస్థితులను ఆయన తట్టుకోలేకపోయారని తెలియవచ్చింది. దీంతో లోకేశ్వరరావు ఆర్థికంగా చితికిపోవడంతో పాటు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈమె భార్య సంధ్యా లావణ్య తమ కుటుంబంతో పాటు అక్కిరెడ్డిపాలెంలో నివాసముంటున్నారు. ప్రస్తుతం ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత దయనీయంగా మారింది.. అనంతలక్ష్మి దంపతుల మోసం వలనే లోకేశ్వరరావు ప్రాణాలు కోల్పోవల్సి వచ్చిందన్న వాదన వినిపిస్తోంది. దీనిపై గతంలో గాజువాక పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసు నమోదు అయింది. అయితే ఇప్పుడు మలేషియా ఉద్యోగాలు పేరిట ఎనిమిది మంది నిరుద్యోగులను మోసగించడం, మరికొంతమందిని ఎరవేసి వారి నుంచి లక్షల రూపాయలు వసూళ్లు చేసేందుకు రంగం సిద్ధం చేసిన సర్వసిద్ధి అనంతలక్ష్మి, వెంకటేశ్వర్ల పాపం పండిందనే చెప్పాలి. వీరి ఉచ్చులో చిక్కి లక్షలాది రూపాయలు మోసపోయిన పిట్టవానిపాలెంకు చెందిన బటు శ్రీను, బట్టు సతీష్, బట్టు ఆనంద్‌రెడ్డి, పాలవలసకు చెందిన చుక్క శ్రీను, మింది ప్రాంతానికి చెందిన పడగల గిరి మరో ముగ్గురు అక్కడి నుంచి విశాఖ చేరుకొని దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం, ,అంతకుముందు తమకు జరిగిన అన్యాయాన్ని మలేసియాలోని ఇండియన్ హై కమిషన్‌కు ఫిర్యాదు చేయడతో వారు కూడా దువ్వాడ పోలీసులకు కేసు రిఫర్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితుల ఫిర్యాదు మేరకు అనంతలక్ష్మి దంపతుల్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.

మారిశెట్టి జితేంద్ర సేవలు అభినందనీయం

పదవీ విరమణ సభలో పలువురు వక్తలు



విశాఖపట్నం,న్యూస్ లీడర్ అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ గావించిన మారిశెట్టి జితేంద్రను దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది సోమ వారం ఘనంగా సత్కరించారు. కొండపై గల శ్రీ వెంకటరామ రాయ కళా మందిరంలో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన పదవీ విరమణ సభకు రాష్ట్ర దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్, సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం ఈవో కె. రామచంద్రమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జితేంద్ర సేవలను కొనియాడారు. దశాబ్ధాల కాలంగా దేవాదాయశాఖకు విశేష సేవలు అందించారన్నారు. ఆయన విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురుఅధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జ్ ఈవోగా త్రినాథరావు

శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం (అన్నవరం) ఇన్‌ఛార్జ్ ఈవోగా రీజయన్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాథరావుకు ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ గావించిన మారిశెట్టి జితేంద్ర బదిలీకావడంతో ఆయన స్థానంలో త్రినాథరావును నియమించారు. మరో రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఉద్యోగాలు పేరిట ఆర్మీ హవాల్దార్ మోసం

బాధితుల ఫిర్యాదుతో నిందితుడు అరెస్ట్



విశాఖ(క్రైం), న్యూస్‌లీడర్: రైల్వే, ఆర్మీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగుల నుండి సొమ్ములువసూళ్లు చేసి మోసగిస్తున్న ఆర్మీహవాల్ధార్‌ను సోమవారం పోలీసులుఅరెస్టు చేశారు. ఈమేరకు సోమవారం గాజువాక ఏసీపీ కార్యాలయంలో నిందుతుడ్నిప్రవేశపెట్టి డీసీపీ ఎ.నాయీం అశ్మీ వివరాలు తెలియచేశారు. జమ్మూ,కశ్మీర్‌లోని ఆర్మీలో హవాల్దార్‌గా విధులు నిర్వరిస్తున్న బత్తిన గోవిందరాజు(36) గాజువాక ప్రాంతంలోని కణిత వద్ద నివాసముంటున్నారని, అయితే తనకు ఆర్మీ, నేవీ ఉన్నతాధికారులతో సత్సంధాలున్నాయని చెప్పి చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సొమ్ములువసూళ్లు చేసినట్టు ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈమేరకు విచారణ జరిపితే ఆయన నివాసంలో లక్షా 30 వేల రూపాయలు నగదు, 150 సర్టిఫికేట్లు, హాల్‌టిక్కెట్‌లు, ఐడీకార్డులు లభించాయని, వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈయన జూలై 2000 సంవత్సరం నుంచి మోసాలకు పాల్పడుతున్నారని, విలాసాలకు అలవాటుపడిపోయి, ఆర్మీలో మంచి ఉద్యోగం చేస్తున్నప్పటికీ మోసాలకు ఒడిగట్టి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడినట్టు తెలిపారు. ఈయనతో పాటు అనకాపల్లికి చెందిన మళ్ల రమేష్ అనే ఆర్మీఉద్యోగి కూడా వున్నట్టు తెలిపారు. వీరద్దరూ కలిసి నిరుద్యోగులను మోసగిస్తున్నారని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ సౌత్ ప్రేమ్ కాజిల్, సీఐ రామారావు, పలువురు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు వద్ద రాయలసీమ న్యాయవాదుల ఆందోళన



హైదరాబాద్: ఉమ్మడి హైకోర్టు విభజనను నిరసిస్తూ ఏపీ న్యాయవాదులు హైకోర్టు వద్ద ఆందోళనకు దిగారు. రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ హైకోర్టు వద్ద రాయలసీమకు చెందిన న్యాయవాదులు డిమాండ్ చేశారు. రాష్ట్రపతి నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హైకోర్టు విభజనకు కొంత సమయం కావాలని కోరుతూ ఏపీ న్యాయవాదులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించడంతో విభజకు లైక్లియరైంది. దీంతో ఏపీకి చెందిన న్యాయవాదులు, న్యాయసిబ్బంది అమరావతికి తరలివెళ్లక తప్పట్లేదు. ఇదిలావుండగా సహచర ఉద్యోగులు తరలివెళ్లిపోతుండటంతో హైకోర్టు వద్ద ఉద్విగ్న పరిస్థితి నెలకొంది. కొందరు న్యాయమూర్తులు తమ జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ కన్నీటిపర్యంతమవు తున్నారు. ఏపీకి తరలివెళ్తున్న న్యాయవాదులకు తెలంగాణ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్నారు. అమరావతిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం న్యాయమూర్తులతో గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు.

ప్రజలకు రోగాలు వచ్చే వరకు పట్టించుకోరా

నాతవరం, న్యూస్‌లీడర్

ప్రజలకు రోగాలు వచ్చే వరకూ ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా సిపిఐ మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు ఆరోపించారు. మన్యపురట్ల గ్రామంలో పంచాయతీ కార్యాలయం పాఠశాల పక్కన ప్రభుత్వపు స్థలంలో పెంటకుప్పలు వేశారన్నారు. పాఠశాల పిల్లలకు, చుట్టు పక్కల గ్రామస్థులు దోమల బెడద పెరిగి ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ఎస్సి కాలనీలో వీది దీపాలు లేవన్నారు. కొన్ని ఉన్నప్పటికి రాత్రి పగలు వెలుగుతూనే ఉంటున్నాయన్నారు. మెయిన్ రోడ్డులో మురికి కాలవలు మరిపించేలా రోడ్డుపై మురుకు నీరు పారుతున్నప్పటికీ ఏ అధికారికి కానరాలేదన్నారు. మన్యపురట్ల పంచాయతీ సెక్రెటరీ పనితీరు వల్ల గ్రామస్థులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు.

నవ్యాంధ్రలో చారిత్రాత్మక ఘట్టం

(మొదటిపేజీ తరువాయి)

బి శివశంకరరావు, ఎంఎస్‌కె జైస్వాల్, షమీమ్ అక్తర్, పి కేశవరావు, అభినంద్‌కుమార్ షావిలి, టి అమర్‌నాథ్‌గౌడ్ నియమితులయ్యారు. ఇదిలా ఉండగా, 2014 జూన్ 2లో అపాయింటెడ్ డేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండుగా విభజించబడిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ఉమ్మడి హైకోర్టును కూడా రెండుగా చేయాలంటూ కోర్టుల్లో వాదనలు మొదలయ్యాయి. దీనిమీద చివరికి ఎకె సిక్రీ, అశోక్‌భూషణ్ లతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు వెలువరించిన నేపథ్యంలో 2019 జనవరి 1 నుంచి రెండు హైకోర్టులుగా కార్యకలాపాలు ప్రారంభించాలంటూ రాష్ట్రపతి సంతకంతో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదిలా ఉండగా, ఏపీలో హైకోర్టు తన కార్యకలాపాలను నిర్వహించేందుకు పూర్తి స్థాయి భవనాల నిర్మాణం డిసెంబర్ 15లోగా తయారవుతుందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన దరిమిలా ఏ విధమైన ఆటంకాలు తలెత్తవన్న ఉద్దేశ్యంతో ఈ విభజనకు తేదీని నిర్ణయిస్తూ పచ్చజెండాను ఊపేశారు.

అత్యవసర విచారణకు సుప్రీం నో

హైకోర్టు విభజనపై అత్యవసర విచారణ చేపట్టాలన్న అభ్యర్థనను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. జనవరి 2న సాధారణ విచారణ చేపడతామని స్పష్టంచేసింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో నిర్మిస్తున్న భవనం పూర్తయ్యే వరకు హైదరాబాద్ నుంచి హైకోర్టు తరలింపు నిర్ణయం వాయిదా వేయాలని ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం అత్యవసర విచారణ చేపట్టాలని కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్ ఈ పిటిషన్‌ను విచారణ స్వీకరించినప్పటికీ.. అత్యవసర విచారణను చేపట్టలేమని స్పష్టంచేశారు. సుప్రీం కోర్టుకు శీతకాల సమావేశాలు కొనసాగుతున్నందున జనవరి రెండున కోర్టు ప్రారంభమైన రోజు సాధారణ విచారణ చేపడతామని తెలిపారు. హైకోర్టు భవనాలు, జడ్జిల నివాస సముదాయాలు, ఇతర మౌలిక వసుతులు పూర్తయ్యే వరకు హైకోర్టు విభజన వాయిదా వేయాలని కూడా న్యాయవాదుల సంఘం కోరింది. మరోవైపు హైకోర్టు విభజన అవసరమేనంటూ తెలంగాణ ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టులో కేవియట్ దాఖలు చేసింది. కాగా, ఈ పిటిషన్‌లో న్యాయవాదులు తమ సమస్యలను ప్రస్తావించారు. హైకోర్టు విజయవాడకు తరలించేందుకు అక్కడ సరైన భవన నిర్మాణం లేదని, వసతులు లేవని కూడా పేర్కొన్నారు. రెండువేల మంది రెగ్యులర్ మెంబర్లుతో పాటు, వేలాదిమంది కలిగిన ఏపీ బార్ అసోసియేషన్ హైకోర్టు తరలింపు ద్వారా ఇబ్బందులు పడతారన్న ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అక్కడ సదుపాయాలు లేక సచివాలయం ఉద్యోగులు సైతం వారానికి అయిదు రోజుల పాటు ప్రభుత్వ వెసులుబాటుతో విజయవాడ, హైదరాబాద్‌ల మధ్యన తిరుగుతున్నారని, దీనివల్ల ఈ మధ్యకాలంలో నలుగురు ఉద్యోగులు రోడ్డు ప్రమాదంలో చనిపోయారని కూడా ఆ పటిషన్‌లో ప్రస్తావించారు. ఇక, పూర్తి స్థాయి సదుపాయాలు ఏర్పాటుచేసేంతవరకూ హైదరాబాద్‌లోనే ఉంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని ఆ రిట్ పిటిషన్‌లో కోరారు.

రుణాలపై 50శాతం సబ్సిడీ పెంచాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని దొడ్డి రామునాయుడు భవన్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా మహాసభ రెండవ రోజు జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా శ్రీరామ్ ఎన్‌సీడీసీ ద్వారా జిల్లాకి ఇచ్చిన మూడుకోట్లు 80లక్షల రూపాయల రుణాలను సబ్సిడీ 50శాతం పెంచాలని, లక్ష రూపాయలులోపు రుణాలకు తనఖా ఎత్తివేయాలని జీవమిత్రాలకు ఆరువేలు వేతనం ఇవ్వాలని తీర్మాణాలను మహాసభలో ప్రవేశపెట్టడం జరిగింది. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉరిగిటి శివ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గంటా శ్రీరామ్, కోశాధికారిగా గోకాడ దేముడునాయుడు, ఉపాధ్యక్షులుగా పినిబోయిన అప్పారావు యాదవ్, ముచ్చారామునాయుడు, పల్లా శ్రీరాములు, చొప్పా వెంకట అప్పారావు, ఎలమంచిలి అప్పారావు, ఏదిరి అప్పారావు, సహాయ కార్యదర్శులను, 16మందిని జిల్లా కమిటీ మెంబర్లగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

రుణాలపై 50శాతం సబ్సిడీ పెంచాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని దొడ్డి రామునాయుడు భవన్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా మహాసభ రెండవ రోజు జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా శ్రీరామ్ ఎన్‌సీడీసీ ద్వారా జిల్లాకి ఇచ్చిన మూడుకోట్లు 80లక్షల రూపాయల రుణాలను సబ్సిడీ 50శాతం పెంచాలని, లక్ష రూపాయలులోపు రుణాలకు తనఖా ఎత్తివేయాలని జీవమిత్రాలకు ఆరువేలు వేతనం ఇవ్వాలని తీర్మాణాలను మహాసభలో ప్రవేశపెట్టడం జరిగింది. అనంతరం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉరిగిటి శివ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గంటా శ్రీరామ్, కోశాధికారిగా గోకాడ దేముడునాయుడు, ఉపాధ్యక్షులుగా పినిబోయిన అప్పారావు యాదవ్, ముచ్చారామునాయుడు, పల్లా శ్రీరాములు, చొప్పా వెంకట అప్పారావు, ఎలమంచిలి అప్పారావు, ఏదిరి అప్పారావు, సహాయ కార్యదర్శులను, 16మందిని జిల్లా కమిటీ మెంబర్లగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోజుకొక అంశంపై జన్మభూమి

మా ఊరు కార్యక్రమాలు

రావికమతం, న్యూస్‌లీడర్ : జనవరి 2 నుంచి 11 వరకు జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో రోజుకొక అంశంపై 10 రోజుల పాటు కార్యక్రమం నిర్వహించనున్నామని ఎంపిడిఒ జయప్రకాశరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 6వ విడత జన్మభూమి-మాఊరు 10 అంశాలతో 10 రోజుల పాటు కార్యక్రమాల నిర్వహిస్తారన్నారు. 2న తొలిరోజు రాష్ట్ర పునర్విభజన చట్టంపై చర్చ, 3న రెండో రోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు-అభివృద్ధి, 4న మూడవ రోజు సంక్షేమం-సామాజిక సాధికారత, 5న నాలుగోరోజు రైతాంగ సంక్షేమం, ఆహార భద్రత, ప్రకృతి సేద్యం, 6న ఐదవ రోజు సహజ వనరులు, జల సంరక్షణ, గ్రీన్ విజన్, క్వాలిటీ ఆఫ్ లైఫ్ అనే అంశంపై, 7న ఆరవ రోజు మానవ వనరుల అబివృద్ధి, ఆరోగ్యం-విద్య, 8న ఏడవ రోజు గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతులు, 9న ఎనిమిదవ రోజు ఇంధన రంగం, ముఖ్య మౌలిక వసతులు, 10న తొమ్మిదవ రోజు పరిశ్రమలు-ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, 11న పదవ రోజు సుపరిపాలన, ఇ-ప్రగతి-శాంతి భద్రతలు అనే అంశాలపై 10 రోజుల పాటు జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

వివేకానంద జయంతోత్సవాల్లో భాగంగా ముగ్గులపోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థవారు వివేకానందుని 156 జయంతోత్సవాలను పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలునిర్వహిస్తున్నారు. ఈపోటీలు ఆశ్రమ ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించారు. పోటీలకు హాజరయ్యే వారికి ముగ్గులు, రంగులు సంస్థ అందించిందని సంస్థ సభ్యులు ఎస్ అప్పారావు తెలిపారు.

ఫ్లవర్ షో సూపర్

- పులకరించిపోయిన ప్రేక్షకులు
- మత్తుగా, గమ్మత్తుగా... పూల సోయగం
- ఈ సారి సెంట్రల్ పార్కులో ఏర్పాటుచేయడంతో సక్సెస్
- కట్టిపడేసిన దేశ,విదేశాలకు చెందిన పలు రకాల పుష్పాలు
- ప్రేక్షకుల తాకిడితో ప్రదర్శన పొడిగింపు
- వీఎంఆర్‌డీఏ అధికారులకు పలువురు ప్రశంసలు



శ్రీనివాస్


బసంత్ కుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ప్రతి ఏటా నగరంలో అధికారికంగా నిర్వహించే విశాఖ ఉత్సవ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే "ఫ్లవర్ షో"ఈ సారి వీఎంఆర్‌డీఏ సెంట్రల్ పార్కులో ఏర్పాటుచేయడంతో మరింత ఎఫెక్ట్‌గా మారింది.విశాఖ నగర అందచందాలకు ధీటుగా ఫ్లవర్ షో నిలిచింది. దేశ,విదేశాలకు చెందిన అనేక రకాల జాతులకు చెందిన పుష్పాలు చూడముచ్చటగా నిలిచింది. కట్టిపడేసే ఈ ఫ్లవర్ షోను కనులారా వీక్షించేందుకు పెద్దఎత్తున ప్రేక్షకులు సైతం క్యూ కట్టారు.చూపరులను మంత్రముగ్ధుల్ని చేయడంతో షో ఎఫెక్ట్‌గా మారింది. పలువురు దూర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా ఫ్లవర్‌షో వీక్షించేందుకే తరలిరావడం గమనార్హం.



వివిధ కళాశాలలు,పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులుమహిళలు భారీగా తరలివచ్చి ఫ్లవర్ షోను చూసి పరవశించిపోయారు.గతంలో నిర్వహించే విశాఖ ఉత్సవ్‌లో మంత్రి గంటా శ్రీనివాసరావు సూచనలు మేరకు ఫ్లవర్‌షోను బీచ్ రోడ్డులో ఏర్పాటుచేసేవారు. అయితే ఈ సారి ప్రత్యేకంగా సెంట్రల్ పార్కు లోపల ఏర్పాటుచే యాల్సిందిగా మంత్రి గంటా సూచించినప్పటికీ, అధికారులు మాత్రం ముందు చూపుతో ఈ ఫ్లవర్ షోను పార్కు ప్రవేశంలో నే ఏర్పాటు చేయడంతో ఊహించని రీతిలో ఫ్లవర్‌షో సూపర్ హిట్ అయింది.మంత్రి సూచనలు మేరకు లోపల ఏర్పాటుచేసి వుంటే అట్టర్ ఫ్లాప్ అయి వుండేదని పలువురు సందర్శకులు వ్యాఖ్యానించారు.లక్షలాది రూపాయలు నిధులతో ఏర్పాటు చేసిన ఈ ఫ్లవర్ షో వృధా అయి వుండేదని అంటున్నారు. వీఎంఆర్‌డీఏ అధికారులు పార్కు బయట పెట్టడం మూలంగానే ఖర్చు పెట్టిన నిధులు సద్వినియోగం అయ్యాయని, విశాఖ ఉత్సవ్‌కే ఫ్లవర్ షో తలమానికంగా నిలిచిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఫ్లవర్ షోను శుక్రవారం నుండి మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్టు ముందుగా అధికారులు తెలిపారు. అయితే ఈ మూడు రోజులు కూడా సందర్శకుల తాకిడి పెరగడం, ఫ్లవర్ షో వద్ద ఇసుకేస్తే రాలనంత జనం తరలిరావడంతో పలువురు సందర్శకుల అభీష్టం మేరకు వీఎంఆర్‌డీ అధికారులు ఫ్లవర్ షోను సోమవారం కూ డా కొనసాగించే విధంగా చర్యలుతీసుకోవడంతో పర్యా టకులు హర్షం వ్యక్తం చేశారు.ఈమేరకు సోమవారం కూడా పెద్ద ఎత్తున వీక్షికులు సెంట్రల్ పార్కు వద్దకు తరలి వచ్చా రు.ఈ ఫ్లవర్ షో విజయవంతం కావడంతో ఇకపై విశా ఖనగరంలో ప్రభు త్వ పరంగా ఏ భారీ కార్యక్రమం జరిగినా ఇదే తరహాలో ఫ్లవర్ షో ఏర్పాటు చేయాలన్న అభిప్రాయానికి అందరూ వచ్చారు. ఫ్లవర్‌షో విజయవంతం అయ్యే విధంగా అధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వచ్చారు. వీఎంఆర్‌డీ ఏ అధికారుల కృషి ఫలితంగానే ఇది సక్సెస్ అయిందనడంలో అతిశయోక్తి లేదు. వీఎంఆర్‌డీఏ కమిషనర్ బసంత్ కుమార్,సెక్రటరీ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ హరిప్రసాద్, పలువురు అధికారులు ఫ్లవర్‌షోను వీక్షించి నిర్వాహకులను అభినందించారు.పలువురు సందర్శకులు కూ డా వీఎంఆర్‌డీఏ అధికారుల కృషిని ప్రశంసించారు.



పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

ఆర్థిక శాఖ విశ్రాంత కార్యదర్శి ఈఏఎస్ శర్మ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఈఏఎస్ శర్మ, తదితరులు

విశాఖపట్నం, న్యూ స్‌లీడర్ ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలోనికి తీసు కుని గ్రీన్ క్లైమేట్ టీమ్ 'పర్యావరణ పరిరక్షణా ఆవశ్యకతను తెలిపే రోజుల క్యాలండర్" ముద్రించిందని భారత ఇంధన వనరులు, ఆర్థిక శాఖ విశ్రాంత కార్యదర్శి ఈఏఎస్ శర్మ పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాఖప ట్నం పౌరగ్రంథాలయంలో క్యాలండర్ ఆవిష్క రణ అనంతరం ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో పర్యావరణ పరిరక్షణకు చాలా మంది కృషి చేస్తున్నారని, మనమంతా ఇందుకు కృషి చేయాలని, పర్యావణానికి నష్టం కలిగిస్తున్న వారిని వ్యతి ఒకించాలన్నారు. ద్రవిడియన్ యూనివర్సిటి పూర్వపు ఉపకులపతి కె.ఎస్. చలం మాట్లాడుతూ ఒకవైపు గాలీ, నీరూ, భూమీ విషతుల్య రసాయనాలతో నిండిపోతున్న ఈ తరుణంలో ప్రతి ఒకరికీ ప్రస్తుతం నెలకొని ఉన్న ప్రమాదకరమైన వాతావరణ అంశాల మీదా చైతన్యం కలిగించాల న్నారు. గ్రీన్ ఎన్విరాన్‌మెం ట్ సర్వీస్ సొసైటీ ప్రెసిడెంట్ పి.వి. శిరీష మాట్లాడుతూ ప్రతి రోజూ భూగోళం మీద జీవించే సమస్త జీవరాశినీ పరిరక్షిం చవలసిన రోజేనన్నారు. కానీ ప్రపంచ వ్యాప్తంగా, అలాగే మన దేశం సైతం విభిన్న పర్యావరణ అంశాలను దృష్టిలోనికి తీసుకుని విభిన్న పర్యావరణ పరిరక్షణ రోజులను నిర్ణయించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణ రోజులన్నింటినీ కలిపి ఈ క్యాలెండర్ ముద్రిస్తున్నామన్నారు. దీని గురించీ ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆచరిస్తే సమస్త జీవావరణానికీ కలిగే మేలు ఎంతో ఉందన్నారు. ఈ సమావేశంలో గ్రీన్ క్లైమేట్ టీమ్ ప్రతినిధులు జె.వి. రత్నం, జి. నాగమురళి, పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ ప్రతినిధులు జి. సుష్మ, కె. మల్లిక, ఐ. బాలశిరీష, బి.దుర్గాదేవి, జి. దేవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు వైసీపీతోనే న్యాయం

వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మళ్ళ విజయప్రసాద్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: బీసీ అధ్యయన కమిటీవేసి బీసీల అన్ని కులాల వారికి న్యాయం జరగాలంటే వైసీపీ నేత జగన్ మోహనరెడ్డితోనే సాధ్యమని వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ తెలిపారు. సోమవారం నగర వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో వైసీపీ ఆధ్వర్యంలో జగన్‌మోహనరెడ్డి నాయకత్వంలో బీసీ గర్జన సభ నిర్వాహిస్తాం న్నారు. అయితే గర్జనసభలో విశాఖ పార్లమెంటరీ పరిధిలో వున్న బీసీల సమస్యలు తయారుచేయడానికి జనవరి 2వతేదీన విశాఖనగర కార్యాలయంలో అధ్యయన కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్య క్రమానికి రాష్ట్ర వైసీపీ బీసీ విభాగం అధ్యయనకమిటీ చైర్మన్ జంగా కృష్ణమూర్తి పాల్గొంటున్నట్లు తెలిపారు. బీసీ ఉపకులాలలో వున్న ఆర్థిక,సామాజిక పరిస్థితులపై పూర్తిగా చర్చించి నివేదిక తయారుచేసి గర్జన సభలో జగన్‌మోహన రెడ్డికి ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ పార్లమెంటు బీసీ విభాగం అధ్యక్షుడు కంబ్రెడ్డి రామన్న పాత్రుడు, వైసీపీ నేతలు తైనాల విజయకుమార్, వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్, డాక్టర్ రమణమూర్తి, కేకే రాజు అధికసంఖ్యలో బీసీ నేతలు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి

సిఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ నర్సింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద డిమాండ్ల సాదనకై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వున్న 2050 ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాలున్నాయని, వీటిలో సుమారు ఆరువేల మంది ఉద్యోగులున్నారన్నారు. వేతనం యాభైశాతం పెంచుతూ వేతన సవరణ చేయాలని,బకాయి జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. డీసీసీబీలో ఉద్యోగాలకు రాతపరీక్ష విదానాన్ని తొలగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యోగసంఘం అధ్యక్షుడు పి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి ఆర్ శివరామకృష్ణ, పి కోటేశ్వర్రావు, ఎమ్ఎస్‌సిహెచ్ నాయుడు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

నవరత్నాలపై 1వ వార్డులో వంశీ విస్తృత ప్రచారం


వైసీపీ పథకాలను స్థానికులకు వివరిస్తున్న వంశీ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ 1వ వార్డు పరిధిలో గల శివాజినగర్, సెక్టార్ 4 పరిసర ప్రాంతాల్లో "నవరత్నాలు"కార్యక్రమంలో మన తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఉదయం 7.30 నుంచి ప్రారంభమైన పాదయాత్ర స్థానిక ప్రజలను స్వయంగా కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుంటూ, నవరత్నాలు తో కూడిన కరపత్రాలను అంద జేస్తూ, వాటి ద్వారా ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ కొనసా గుతుం ది. ముఖ్యంగా ప్రజలు నీరు లేక, బోరు బావులు ఎండి పోయి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్య పై ఏమాత్రం దృష్టి సారించకుండా కేవలం మందుమాఫియా ను విస్తరించి ప్రజలకు మోసం చేసారని వాపోయారు. ప్రజల సమస్యలు తాను భుజ స్కంధాలపై వేసుకొని ప్రజల పక్షాన పోరాటం చేసి సమస్యలు సాధిం చుటకు ఒక అవకాశం ఎమ్మెల్యే గా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు కోవిలకొండ శంకరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకే గృహాలు కేటాయించాలి



గాజువాక, న్యూస్‌లీడర్ టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా పేదవారికి పక్కా గృహాలు నిర్మిస్తున్నారు. గాజువాక నియోజకవర్గంలో నిర్మిస్తున్న గృహాలు గాజువాక నియోజక వర్గంలో ఉన్న లబ్ధిదారులకు కేటాయించాలని జీవీఎంసీ జోన్–5 కమిషనర్‌ను కోరారు. నిరుపేదలు, బడుగు బలహీనవర్గాలకు చెందినవారు, రోజుకూలి పనిచేసుకునే వారుసొంత ఇల్లు కావాలని ఎంతో ఆశతో, ప్రభుత్వంపైనమ్మకంతో అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి, జన్మభూమి కమిటీ సభ్యులు దొడ్డి రమణ అన్నారు. అధికసంఖ్యలో గృహాలుఉన్నప్పటికీ అధి కారులు గాజువాక నియోజకవర్గం లబ్ధిదారులను పక్కన పెట్టి ఇతర నియోజక వర్గ ప్రజలకు ప్రాధాన్యత ఇస్తూ ఇళ్ళు కేటాయిస్తున్నారన్నారు. గాజువాక లబ్ధిదారులకు పెందుర్తిలో కేటాయిస్తున్నా రన్నారు. శనివారం లాటరీ పద్ధతిద్వారా నియోజక వర్గంలో 500మంది లబ్ధిదారులను ఎంపికచేసి కేటాయించడం గమనించా మన్నారు. లబ్ధిదారులకు రాష్ట్రప్ర భుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోనీయకుండా కొంత మంది అధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో గాజు వాక లబ్ధిదారులకు ఆనియోజకవర్గ పరిధిలోనే కేటాయించేలా చర్యలుచేపట్టాలని ఆయన కోరారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరాలి

నందవరపు సోములు


డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న నందవరపు సోములు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రభుత్వం ప్రవేశపెట్టి వివిధ సంక్షేమ పథకాలన్నీటినీ ప్రజలకు చేరవేయడంలో డ్వాక్రా గ్రూపులీడర్లు, సాధికార మిత్రులు కృషిచేయాలని రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత, జిల్లా టీడీపీ సాంస్కృతిక ప్రధాన కార్యదర్శినందవరపుసోములు అన్నారు. 66వవార్డు పద్మనాభనగర్‌లో సంక్షేమ పథకాల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటినుంచీం మనిషి చనిపోయేవరకు పలు సంక్షేమ కార్యక్రమాలపై అవగాసన కల్గించడం జరిగిందన్నారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ నుంచి చంద్రన్న భీమాతో ఆ కుటుంబానికి ఎలా ఆదుకుంటుందో తెలియజేసామన్నారు. గృహకల్పన, హౌసింగ్ స్కీమ్‌ద్వారా 2.50లక్షల పూర్తి సబ్సిడీతో ఇల్లు నిర్మించుకునేందుకు, పింఛన్‌లు, ఆదరణద్వారా వృత్తి పనివారికి& 90% సబ్సిడీతో యంత్రాలు అందచేయడం, పేదలకు బడుగుబలహీనవర్గాలకు కాలర్‌షిప్పులు, 2.50 లక్షల వ్యయం వరకు ఎన్టీఆర్ వైద్యసేవలు ఉచితంగా అందచేయడం, అన్నక్యాంటీన్‌ద్వారా 5రూ.లకే భోజనం, టిఫిన్ మున్నగునవి పేదలందరికి అందచేయడం, డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ తదితర పథకాలను తెలియజేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొజ్జాడ విమల, ఎస్ఎల్ఎఫ్, సాధికారమిత్రలు నారపిన్ని వరలక్ష్మి, సాలపు విజయలక్ష్మి, కె కనక లక్ష్మి, అరుణకుమారి, కె లక్ష్మి, కూసి కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుని విమర్శించే స్థాయి కేసీఆర్‌కు లేదు

టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్


మీడియాతో మాట్లాడుతున్న పుచ్చా విజయకుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుని విమర్శించే స్థాయి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేదని టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చా విజయకుమార్ అన్నారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దయతో రాజకీయాల్లోకి వచ్చి, 2014లో సోనియాగాంధీ కాళ్ళ దగ్గర దాపురించి తెలంగాణా వచ్చిన తరువాత తెలంగాణ అమరవీరుల కుటుంబాలను గాలికొదిలేశాడని ఎద్దేవా చేశారు. నరేంద్రమోడీకి, జగన్‌కి తొత్తుగా మారి వ్యవహిస్తున్నాడ న్నారు. ప్రత్యేకహోదా కోసం కేసీఆర్ కేంద్రానికి రాస్తానన్న బోడిలేఖ తమకు అక్కర్లేదన్నారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని కేసీఆర్‌ని హెచ్చ రించారు. ఈకార్యక్రమంలో లొడగల కృష్ణ, సనపల పాండురంగారావు, ఈతలపాక సుజాత, పూజ,బంగాది సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా రోడ్ నిర్మించండి : ఎమ్మెల్యే గణబాబు


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి గణబాబు

గోపాలపట్నం, న్యూస్‌లీడర్ ఎన్ఎస్‌టీఎల్ కనెక్టింగ్ రోడ్ నిర్మాణం పనులు ఈ మేరకు జరుగుతున్నాయో అని సంబంధిత శాఖ అధికారులతో ప్రభుత్వ విప్ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు పరివేక్షణ చేశారు ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు రోడ్డు మార్గానికి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ప్రజలకు ఇటువంటి ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు అలాగే జీవన్ సి అధికారులతో రోడ్డుమార్గాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని రోడ్డు ఏర్పాటులో భాగంగా ముందుగానే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా సరైన చర్యలు ముందుగానే చేపట్టాలన్నారు కుమారి కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న రోడ్‌లో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఆ రోడ్డు మార్గం పై సరైన అవగాహనతో పనిచేయాలని అధికారులుకు సూచించారు ఈ మార్గం పూర్తయితే ఎన్ ఎస్ డి ఎల్ మీదుగా లక్ష్మీ నగర్ ఇందిరా నగర్ మీదుగా సింహాచలం పెందుర్తి ఎస్ కోట విజయనగరానికి వెళ్లే మార్గాలు సులభతరమవుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు ఈ రత్నాల రాజ టిపిఓ రమణ మూర్తి ఈఈ నరసింహారావు ఏఏ అర్చన విద్యుత్ శాఖ అధికారులు నాగేశ్వరరావు ఏ డి అప్పారావు ఎస్సీ మరి అన్న ఏ ఈ రాజా దేవస్థానం అధికారులు ఆనందరావు నూకరాజు స్థానిక టిడిపి నేతలు నారి పిన్ని సత్తిరాజు బంగారు తులసి రామ్ విజయ ఆవాల మంగరాజు అలజంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌కి జగన్ వత్తాసు పలకడం లాలూచీ రాజకీయాలకు నిదర్శనం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలిశెట్టి

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ రాజధాని లేకుండా 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ తో ప్రారంభమైన రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతోన్న కేసీఆర్ ని జగన్ వెనుకేసుకు రావడం అత్యంత దగాకోరు రాజకీయాలకు నిదర్శనమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ ప్రత్యేక హోదాకి, పోలవరానికి అడుగడుగునా అడ్డుతగులుతోన్నది కేసీఆర్ మరియు తెలంగాణ ప్రభుత్వం కాదా అని జగన్‌ని నిలదీశారు. పోలవరాన్ని అడ్డుకోండి అని ఒరిస్సా సర్కారుకి లేఖలు రాసింది కేసీఆర్ కాదా అని అడిగారు. పట్టిసీమ కట్టినప్పుడు కుట్రలు చేసింది టీఆర్ ఎస్ కాదా అని నిలదీశారు. మరి అయిదు కోట్ల ఆంధ్రుల మనోభావాలని, వారి ప్రతినిధి అయిన ముఖ్యమంత్రిని కించపరిచేలా మాట్లాడిన వారితో లాలూచీ చేస్తోన్న జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్షమైనా, ప్రతిపక్షమైనా అనుక్షణం ప్రజా పక్షం వహించే నాయకులపై విమర్శించే అర్హత జగన్‌కు లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైకాపా పరాయి రాష్ట్ర పక్షంగా వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు. కేంద్రంలో మోదీ డైరెక్షన్ లో కేసీఆర్, జగన్ కలసి ఏపీపై కుట్రలు పన్నుతున్నరనే విషయం ప్రజలకు అర్థం అయ్యిందని తెలిపారు.తండ్రి పదవిని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు కొల్లగొట్టిన మీరు నీతి వాఖ్యాలు పలకడం విడ్డూరంగా ఉందని జగన్ ను కలిశెట్టి ఎద్దేవ చేశారు.

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు మార్గశిర మాసం బహుళపక్షం

మార్గశిర బహుళ ఏకాదశి రా. 1-28 వరకు
స్వాతి ప. 8-45 వరకు
వర్జ్యం మ. 2-34 నుండి 4-13 వరకు
దు.ము: ప. 8-41 నుండి 9-35 వరకు
పు.దు.ము. రా. 10-40 నుండి 11-46 వరకు
రా.కా. మ. 2-42 నుండి 4-24 వరకు

అవినీతి గనులు

మేఘాలయలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వమే ఉన్నది. జాతీయపార్టీ అధికారంలో ఉండి కూడా పరిపాలనారంగంలో తేడా కనిపించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణం చొరవ తీసుకొని గనుల్లో చిక్కుపోయిన వారిని బయటకు తీయించాలె. దీంతో పాటు అక్రమ గనుల తవ్వకాన్ని పూర్తిగా అరికట్టాలె. పర్యావరణానికి హాని కలుగకుండా, గనుల తవ్వకాన్ని సాగించవచ్చా అనేది పరిశీలించాలె. మేఘాలయలోనే కాదు, ఏ రాష్ట్రంలోనైనా చట్టబద్ధ పాలన సాగాలె తప్ప ముఠాలదే ఇష్టారాజ్యం కాకూడదు. మేఘాలయలో బొగ్గుగని ప్రమాదం దేశంలో పేరుకుపోయిన అవినీతికి, విధాన రాహిత్యానికి అద్దం పడుతున్నది. జాంటియా కొండ ప్రాంతంలో అక్రమంగా తవ్వుతున్న బొగ్గు గని బొయ్యారంలో దాదాపు పదిహేను మంది పేద కూలీలు ఈ నెల 13న చిక్కుకుపోయారు. వారిని బయటకు తీయడానికి ఇంకా ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విప త్తు నిర్వహణ బృందంతో సాధ్యం కాకపోవడంతో, శు క్రవారం నావికాదళ బృందాన్ని రంగంలోకి దింపారు. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప బొయ్యారంలో చిక్కుకుపోయిన వారు బతికి ఉండే అవకాశాలు దాదాపుగా లేవు. కూలీలు దాదాపు 70 అడుగుల లోతులో ఉన్నారు. అంత లోతులోకి వెళ్ళి కాపాడే శక్తి సామర్థ్యాలు విపత్తు నిర్వహణ సిబ్బందికి లేవని అంటున్నారు. అందులోకి నీటి ప్రవాహం సాగుతూనే ఉన్నది. వాటిని తోడివేయడానికి అవసరమైన శక్తిమంతమైన పంపులను ఇప్పుడిప్పుడే అమరుస్తున్నారు. ప్రమాదం జరిగి రెండు వారాలైంది. వారిని బయటకు తీసే సామర్థ్యం లేనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఇంతకాలం ఏమి చేసిందనే ప్రశ్న తలెత్తుతున్నది. వెంటనే కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు కోరితే సహాయ చర్యలు ఇంకా వేగంగా సాగేవి. కానీ సాధ్యమైనంత వరకు ఈ ఘటన ప్రచారం పొందకుండా జాగ్రత్త పడాలనే రాష్ట్ర ప్రభుత్వం భావించింది. జాంటియా కొండ ప్రాంతంలో అక్రమంగా గనుల తవ్వకం సాగుతుండటం, ప్రమాదం జరిగిన తరువాత కొద్దిరోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం గమనిస్తే మన దేశంలో చట్టబద్ధ పాలన సాగుతున్నదా లేక ముఠాల శాసనమే అమలవుతున్నదా అనే అనుమానం కలుగుతుంది. ఈ గని ప్రమాదం దేశవ్యాప్తంగా ప్రచారం పొందడంతో, మేఘాలయలో అక్రమంగా గనుల తవ్వకం సాగుతున్నదని ముఖ్యమంత్రి కొన్రాడ్ సంగ్మా బహిరంగంగా అంగీకరించక తప్పలేదు. జాంటియా కొండల ప్రాంతంలో భారీ బొగ్గు నిక్షేపాలున్నాయి. వీటిని తవ్వడానికి ప్రైవేటు సంస్థ లు పెద్ద ఎత్తున రంగంలోకి దిగాయి. ఈ సంస్థలు అనేక పర్యావరణానికి హాని కలిగించడమే కాకుం డా, అనేక అశాస్త్రీయ, అక్రమ విధానాలను అవలంబిస్తున్నాయి. బొగ్గు సొరంగాల తవ్వకానికి బాలలను ఉపయోగిస్తున్నాయి. దాదాపు 70 వేల మంది బాలలు వీటిలో పనిచేస్తున్నారని ఒక స్వచ్ఛంద సంస్థ ఆరోపించింది. కానీ తమ తనిఖీలో 222 మంది మాత్రమే పిల్లలు ఉన్నట్టు బయటపడ్డదని ప్రభుత్వం పేర్కొన్నది. ఈ తవ్వకాల మూలంగా పర్యావరణం దెబ్బతింటున్నది. అక్కడి నదీ జలాలు కూడా కలుషితం అవుతున్నాయి. ప్రజలకు మంచినీరు లభించడం లేదు. దీంతో ఈ తవ్వకాలను నిలిపివేయాలంటూ అస్సాంలోని ఒక సంస్థ హరిత ట్రిబునల్‌లో పిటిషన్ వేసింది. దీంతో హరి త న్యాయస్థానం 2014 ఏప్రిల్‌లో గనుల తవ్వకంపై నిషేధం విధించింది. నిషేధం విధించిన తరువాత అక్రమ తవ్వకాలు భారీగా పెరిగిపోయాయి. ఈ తవ్వకాలు కూడా ప్రమాదకరమైన రీతిలో సాగుతున్నాయి.

రీడింగ్ రూమ్



రామతీర్థ
9849200385

"ఒంటరిగా వింటర్ లో తిరగబోకు భాయీ కంటకాల చలిగాలులు చుట్టుముట్టునోయీ" అంటుంది ఒక ప్రసిద్ధ ఆధునిక కవిత. – మానవుడే మహనీయుడు చంద్ర లోకమైనా, దేవేంద్ర లోక మైనా అంటుంది ఆరుద్ర గారు బాలభారతం సినిమా కోసం రాసిన ఒక ప్రఖ్యాత గీతం.

"మానవుడే మహనీయుడు... మానవుడే మహనీయుడు/శక్తియుతుడు యుక్తిపరుడు... మానవుడే మాననీయుడుమంచిని తలపెట్టినచో మనిషికడ్డు లేదులే... ./ ప్రేరణ దైవానిదైన సాధించును నరుడే... / చంద్రలోకమైన... దేవేంద్రలోకమైన.../బొందితో జయించి మరల భువికి తిరిగిరాగలిగే.../మానవుడే మహనీయుడు..."

పై లోకాల మాట ఇంకా మన ప్రణాళికలోనే ఉన్నది. అవిశ్రాంత ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈలోగా మన భూమి మీదనే, ఉన్న దక్షిణ కొస భూమి ఒక మంచు ఎడారి. అంటార్కిటికా అని మనం పిలిచే ఈ భూఖండంలో సాధారణ ఉష్ణోగ్రత మైనస్ 67 డిగ్రీలు ఉంటుంది. అతి శీతలం ఇదే అనుకుంటే, ఓంకా రికార్డ్ స్థాయి అంటే మైనస్ 89 డిగ్రీల వరకూ పడిపోతుంది కూడా. ఇక్కడ తొంభై ఎనిమిది శాతం మంచు అది కూడా ఆరు వేల రెండు వందల అడుగుల దళసరి మంచు ఇక్కడ పేరుకుని ఉంటుంది. ఇదొక శ్వేత బీభత్సం. కేవలం పరిశోధక కేంద్రాలు తప్ప, మనుసులు నివసించారు. అలాంటిది, ఏ మంచు ఖండాన్ని ఒక కొస నుంచి మరిక కొసకి నడవాలి అంటే – కొన్ని జంతువులు, దిక్సూచి, ఒక్క సారి బృం దాలుగా మానవులు ఈ మంచు ఎడారిని దాటారు. అలా దాటిన వారిలో నార్వే దేశీయుడైన అముండ్సన్ మొదటివాడు. అయితే, సాంకేతికత పెరిగిన తరు వాత, ఇటీవల, కేవలం ఒక వ్యక్తే ఈ సాహస యాత్ర, చేయడం జరుగు వస్తున్నది. రెండు వేల ఎనిమిది వందల నలభై అయిదు కి. మీ. దూరం ఒక తీరన్ నుంచి ఇంకొక తీరానికి. ఇలా 1996–97లో మొద టి ఒంటరి ప్రయాణం, ఈ అంటార్కిటికా ఖండంలో జరిగింది. చేసింది బొర్గ్ ఔస్లాండ్.

రెండేళ్ల కిందట ఇదే యాత్ర చేసే క్రమంలో ఒక బ్రిటిష్ అధికారి మరణించాడు. అయినా సరే, ఈ సారి ఒక బ్రిటిష్, మరిక అమెరికన్ మంచు బాటసార్లు, తమ ఒంటరి యాత్రలకు, ఒక పడవ, కొద్దిపాటి యంత్రాలు, యాత్ర కాలానికి సరిపోయిన ఆహారం, నీరు వీరి ప్రయాణ సామగ్రి. అలా బయలు దేరిన ఇద్దరు పాదాచారి వీరులు, భ్రమకరమూ, నిత్య ప్రతికూలమూ అయిన ప్రకృతిలో తామే ఒక రెండు అడుగుల శబ్దం తమకి మాత్రమే తెలుసుకోవాలి.

వీరి యాత్రా గతిలో, వీరు లాక్కు వెళ్ళే పడవ, నూట డెబ్భై అయిదు కేజీల బరువు ఉంటుంది. యాభై మూడు రోజుల యాత్రలో, ఒక పూట మాత్రమే, తన సామాను సారి చూసుకోవడం, అవసరమైన మరమ్మత్తుల కోసమే ఆగాడు తప్ప, ఈ యాత్ర మరె క్కడా ఆగలేదు. తన ప్రయాణ సామగ్రి గా, ఒక మడ త బెట్టే టెంట్ (కాటేజ్), ఒక కోల్డ్ వెదర్ స్లీపింగ్ బేగ్, సోలార్ పానెల్స్, స్కీయింగ్ పనిముట్టు, సెటిలై ట్ ఫోన్ , ఫ్రీజ్ డ్రైడ్ ఫుడ్, ఇంకొన్ని పరికరాలు తీసు కెళ్లారు. 1912లో ఈ యాత్ర తొలిసారిగా సహించిన రోనాల్డ్ అముండ్ సాన్, బొర్గ్ ఔస్లాండ్ వీరు కొన్ని ఇతర సాంకేతిక ఉపకరణాల సహాయంతో ఈ యాత్ర చేశారు. కానీ సాంకేతిక సహాయం లేకుండా కాలిన్ బ్రాడీ, ఒంటరిగా సాధించిన వారిలో ముఖ్యుడు. ఇతనితో పాటే, ఇదే యాత్ర వేరేగా మొదలు పెట్టిన నలభై తొమ్మిదేళ్ల బ్రిటిష్ అధికారి, కొద్ది దినాలు ఆలస్యంగా దీన్నే లూయీ రుడ్ సాధించడం విశేషం.

కాలిన్ ఓ బ్రాడీ , తన లక్ష్యం చేరాక, అక్కడే తన వెనుకే వస్తున్న రుడ్ కోసం కూడా వేచి ఉంది, మరో మానవ ప్రాణి లేని ఆ మంచు అనంతంలో, తామిద్దరూ, తమ విజయాన్ని పండుగ చెకోవడం కోసం ఆగాడు. అదే మానవ సంస్కారం. కలుపుగోలుగా ఉండే మానవాళి సహజ లక్షణం. 2018లో ఇలా ఒక భౌగోళిక సంక్లిష్ట, ఆసాధ్య లక్ష్యం కోసం, శ్రమించిన ఈ అమెరికన్, బ్రిటిష్ పౌరులు, నిజంగా, మన ఆరుద్ర పాటకి సరిపోయే వ్యక్తిత్వాలు.వారికి చెప్దాము న్యూ ఇయర్ గ్రీటింగ్స్. ధైర్యే సాహసే లక్ష్మీ లక్ష్మి అంటే కేవలం సంపదలే. కాదు, కీర్తి ప్రతిష్టలు కూడా. మన భారతీయ సాంప్రదాయంలో అష్ట లక్ష్మ లు ఉన్నారు. వారిలో విజయ లక్ష్మి, విద్యా లక్ష్మి కూడా ఉన్నాయి. ఈ భూమండల పర్యంతం, అష్టలక్ష్ములు గా మానవ శ్రమ, సాధన, ప్రతిభా, సర్వ శ్రేయోదా యకంగా వికసించాలని కొత్త సంవత్సరాన్ని స్వాగతిద్దాము.

ఒంటరిగా అంటార్కికాలో సాధించారు భాయీ!



వినిపించే భయంకర నిశ్శబ్దంలో, రాత్రి, పగలూ కూడా తేడా తెలీని ఒక మసక వాతావరణంలో, చేసే ప్రయాణం ఇది. అయితే వీరి దగ్గర ఉండే ఇంస్టా గ్రామ్ యాప్ వల్ల ఈ యాత్రకి సంబంధించి ఏ రోజుకి ఆ రోజు ఫోటోలు విశాల లోకానికి అందుబాటులో ఉంచే వాడ్రు. ఇదొక లింక్, వీరికీ, ఆవలి నాగరిక లోకానికి. వీళ్ళు కొంత దూరం మానుకుని, ఐస్ షెల్ఫ్ ల ప్రాం తం వదిలి ఈ యాత్ర చేస్తున్నట్టుగా ఉన్నది. అతి శీతలమూ, ప్రాణాంతకమూ అయిన ప్రదేశాల మీదు గా వీరు 1,482 కి,మీ. యాత్ర చేసి వచ్చారు. 53 రోజుల యాత్ర ఇది, కాలిన్ ఓ బ్రాడీ అమెరికన్ పౌరుడు చేసినది. పది రోజుల ముందర 20 డిసెంబర్, నా, తన యాత్ర 47వ రోజున, నేను అలిసి పోయున్నాను,కానీ రోజూ కొంత ప్రగతి సదిస్తున్నాను, అని తన శాటిలై ఫోన్ ద్వారా చెప్పాడు ఈ సాహసి, ఒక మంచు తుఫాను మధ్య నుంకి, కుత్తూ శాస్త్రుగి అనే మంచు పెళ్ళలు పడుతుండగా. మన అంచ నాలకి అందని, ప్రకృతి విలయ శక్తుల మధ్య, మానవ ప్రేరణ, లక్ష్యాలను చేరుకోవడానికి, అన్నది ఎంత గొప్పదో తెలుసుకోవాలి అంటే, మనం, ఈ భూమి మీదే జరిగే సాహస యాత్రలను గురించి, మానవుడే మహనీయుడు అని

జీవన సౌఖ్యాలు

మనిషి పుట్టిన తరవాత, బుద్ధి తెలిసిన నాటి నుంచి అతడు అనుక్షణం కోరుకునేది సౌఖ్యం. అయితే సౌఖ్యం అంత సులభంగా దొరకదు. దానికోసం కష్టపడాలి. కష్టం చేయకుండా ఇష్టమైన సౌఖ్యం సాధ్యం కాదు. అందుకే దుఃఖానంతరం సుఖం, సుఖానంతరం దుఃఖం– చక్రంలా మనిషి జీవితంలో తిరుగాడుతూ ఉంటాయని అన్నీ తెలిసిన పెద్దలు అంటారు. సుఖదుఃఖాలు శాశ్వతాలు కావని సారాంశం.మనిషి ఎంత స్వార్థపరుడంటే, చివరికి మరణం కూడా సుఖంగానే రావాలని భగవంతుణ్ని కోరుకుంటాడు. నిరంతరం పాపాలు చేసే మనిషి, చేసిన పాపాలకు ఎప్పుడో ఒకప్పుడు శిక్ష అనుభవించాలి కదా! చేసిన పాపాలకు శిక్షపడకుండా తప్పించుకోవాలని శతవిధాలా ప్రయత్నించడం మానవనైజం. శిక్షానుభవం తప్పదంటే, కనీసం కొన్నేళ్లపాటు శిక్షను వాయిదా వేసుకోవడానికైనా ప్రయత్నిస్తాడు. అంటే మనిషి ఎంతటి సుఖలాలసుడో తేటతెల్లం అవుతుంది. కష్టాలకు భయపడే మనిషిని కాలం ఇంకా భయపెడుతుంది. భయం ఒక మానసిక బలహీనత. ఇది ఉంటే అన్ని రోగాలూ ఉన్నట్లే. చీమ చిటుక్కుమన్నా భయపడేవాడు ధీరుడు ఎలా కాగలడు? అందుకే మనిషి భయాన్ని జయించాలి. అందుకోసం కష్టాన్ని సైతం ఇష్టపడాలి. మహాత్ములు కష్టాలకు భయపడరు. వనవాసంతో సీతారామలక్ష్మణులూ, పంచపాండవులూ పొందినంత కష్టం లోకంలో ఎవరైనా పొందారా? అయినా వారు ఎంత ధైర్యంగా ఉన్నారో గ్రహిస్తే 'భయం' అనేది మిథ్య అని తెలుతుంది. నిరంతరం ధనం వస్తుండటం, రోగాలు లేకుండా ఆరోగ్యంగా ఉండటం, మనసుకు నచ్చిన– మధురంగా మాట్లాడే భార్య ఉండటం, తన మాటను జవదాటని కొడుకులు లేదా కూతుళ్లు ఉండటం, డబ్బును సంపాదించి పెట్టే విద్య ఉండటం... మనిషి జీవితంలోని సౌఖ్యాలని 'హితోపదేశం'లో నారాయణ పండితుడు అంటాడు. ఇవన్నీ ఉన్నవారు నేటిలోకంలో చాలా అరుదు. ప్రవాహంలా డబ్బు వస్తే వస్తుందేమోగానీ, అనారోగ్యాలు రాకుండా ఎలా ఉంటాయి? 'లక్షాధికారి అయినా లవణాన్నమే తింటాడుగానీ బంగారు ముద్దలను మింగలేడు' అని నరసింహ శతకకర్త అంటాడు. నేడు కోటీశ్వరుడికి షడ్రసోపేత భోజనం చేసే అదృష్టం ఉండదు. ఈ రెండూ (డబ్బూ, ఆరోగ్యం) ఉంటే ఇంట్లో భార్యానుకూల్యం ఉండదు. భార్య అనుకూలవతి అయినా, కొడుకులు చెడుదారి పడతారు. చెప్పిన మాటలు వినరు. కూతుళ్లూ అంతే. అన్నీ ఉన్నా, డబ్బు సంపాదించిపెట్టే విద్య ఉండదు. ఇలా మానవ జీవనంలో అన్నీ సక్రమంగా ఉండటం అనేది ఎండమావే. కొందరు ధార్మికులు అంటారు– 'మనిషికి ఇన్ని కష్టాలున్నా, తనను పుట్టించిన దేవుణ్ని కనీసం కృతజ్ఞతతో తలవడమే లేదు. దేవుడు అన్ని సౌఖ్యాలూ వాడికి ఇస్తే, ఇక దేవుణ్ని లెక్కచేస్తాడా?' అని. ఇందులో సత్యం లేకపోలేదు. ఎన్ని కష్టాలున్నా మనిషి కృతఘ్నుడు కాకూడదు. తన పుట్టుపూర్వోత్తరాలను స్మరించుకోవాలి. తన జన్మకు కారణమైనవారిని తలచుకొని, నమస్కరించాలి. వీలైతే సేవ చేయాలి. అందులోనే మానవ సౌఖ్యం ఉంది. సేవలో సౌఖ్యాన్ని అనుభవిస్తున్న గొప్ప మనుషులెందరో లోకంలో ఉన్నారు!మనిషి అమితంగా సుఖాలకు అలవాటు పడటం మంచిది కాదు. శ్రుతిమించిన సౌఖ్యం శరీరాన్ని భారంగా మార్చివేస్తుంది. అనారోగ్యాలకు ఆలవాలమవుతుంది. కనుక కష్టాన్ని కూడా ఇష్టంతో ఎదుర్కోవాలి. పురాణ పురుషులందరూ భగవంతుణ్ని ప్రార్థించే సమయంలో, తమకు కష్టాలే ఉండాలని కోరుకునేవారట. దాని పరమార్థం– కష్టాలుంటేనే భగవంతుడు గుర్తుకు వస్తాడు. లేకుంటే మనిషి భగవంతుణ్ని కూడా మరచిపోతాడు. కష్టాల్లో భగవంతుణ్ని తలచుకుంటే, అతడు భక్తుణ్ని ఇష్టపడతాడు. ద్రౌపదీ మాన సంరక్షణం, గజేంద్రమోక్షం లాంటి కథలు ఇందుకు ఉదాహరణలు. స్వప్న వాసవదత్త నాటకంలో విదూషకుడన్నట్లు 'సుఖం అంటే రోగాలతో గడపడం కాదు, ఆరోగ్యంగా ఉండటమే' అనే మాటల్ని తలచుకుంటే 'ఆరోగ్యమే సౌఖ్యం' అనేది అక్షరసత్యం. మానవాళి ఆయురారోగ్య భాగ్యాలతో ఆచంద్రార్కం వర్ధిల్లుగాక! శ్రుతిమించిన సుఖాలను కోరకుండుగాక!

– డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ

దిన ఫలాలు

మంగళవారం -1-1-2019

మేషం: ఋణాలు తీరి ఊరట చెందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలను సకాలంలో పూర్తిచేస్తారు.క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

వృషభం: పనులు సాఫీగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు.

మిథునం: కొత్త విషయాలను తెలుసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తిచేస్తారు. జీవితభాగస్వామి నుంచి ఆస్తిలాభం పొందుతారు. ఉద్యోగులు కొత్త హోదాలు

కర్కాటకం: శ్రమకు తగిన ఫలితం కష్టమే. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు తగదు.బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

సింహ: పనులలో ఎదురైన ఆటంకాలు తొలగిపోతాయి. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని విధంగా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

కన్య: కొత్తవ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుతుంది.

తుల: కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కాంట్రాక్టులను దక్కించుకుంటారు.

వృశ్చికం: పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులు ఇంక్రిమెంట్లు పొందుతారు.

ధనుస్సు: ఇంటాబయటా ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. పనులు నిదానంగా సాగుతాయి. ఆరోగ్య, వాహనాల విషయాలలో జాగ్రత్తలు అవసరం. స్వల్ప లాభాలు పొందుతారు.

మకరం: ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దూరప్రాంతాల నుంచి అందిన వార్త ఆనందం కలిగిస్తుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

కుంభం: ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు, గృహాలు కొనుగోలు చేస్తారు. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు.


మీనం: అనుకోని ప్రయాణాలు చేస్తారు. బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు. చికాకులు తొలగి ఊరట చెందుతారు.

తలబడి.. నిలబడి!



యాసిడ్ దాడిలో కంటిచూపు, అందం కోల్పోయిన ఇంద్రజిత్ కౌర్ యాసిడ్ దాడి బాధితుల హక్కుల కోసం పోరాడుతున్నది. పంజాబ్, హర్యానాలో ఉన్న బాధితులకు ఉచిత వైద్యం, ప్రత్యేక వసతుల కోసం ఆమె నినదించింది. 2011లో ఇంద్రజిత్ కౌర్‌పై యాసిడ్ దాడి జరిగింది. దేహంతో పాటు ముఖం కూడా కాలిపోయింది. తన జీవితం కూడా అక్కడికే కూలిపోయిందని మాత్రం అనుకోలేదు. నిలబడి తలబడాలనుకున్నది. తనలాంటి వాళ్లకు భరోసా ఇచ్చి తోడుగా నిలబడాలనుకున్నది. ఆత్మవిశ్వాసం ముందు అన్ని ఆరు కిలోమీటర్ల దూరం పరిగెత్తాయి. ఉద్యమాల ద్వారా తమ హక్కులు సాధించేందుకు పోరాటం చేయాలని సంకల్పించింది. అందులో మొదటి అడుగు తన దికావాలనుకున్నది. యాసిడ్ దాడి బాధితుల కోసం తను వేసిన కేసులో ఎన్ని అడ్డంకులు ఎదురైనా బెదరలేదు. చివరకు గెలిచింది. బాధి,తులకు నెలకు కొంత ఖర్చుల కోసం ప్రభుత్వం డబ్బులు ఇవ్వాలని కోర్టు సూచించింది. కేసు విషయంలో విజయం సాధించిన ఇంద్రజిత్ జీవితం, భవిష్యత్తు ఎటు పోతుందా అని బాధప డింది. ముప్పై యేండ్ల వయసులో ఒక శుభవార్త విన్నది. ఢిల్లీ కెనరా బ్యాంక్ ఆఫీస్‌లో క్లర్క్‌గా ఉద్యోగం సాధించింది. యాసిడ్ దాడి జరిగిన ప్పుడు తల్లి, తమ్ముడు తప్ప ఎవరూ ఆమెను చేరదీయలేదు, ధైర్యం చెప్పలేదు. సూటిపోటి మాటలతో ఇబ్బంది పెట్టారు. తన కాళ్ల మీద తాను నిలబడాలని ఆలోచించి డెహ్రాడూన్‌లోని జాతీయ అంధుల శిక్షణ సంస్థలో చేరింది. ఎంఏ, పీహెచ్‌డీ పూర్తి చేసి ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగంలో చేరింది. ఉద్యోగం చేస్తూనే ఉద్యమం చేసింది. 2018లో బ్యాంకింగ్ ఉద్యోగాల పరీక్షలు రాసింది. అంధుల విభాగం రిజర్వేషన్‌లో బ్యాంక్ ఉద్యోగం సాధించి జీవితంలో గెలిచింది.

చరిత్రలో ఈరోజు –1



1894 : బెంగాలి గణిత శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్ జననం (మ.1974).

1909 : వేద పండితుడు, గాంధేయవాది మరియు ప్రాచీన గ్రంథాల అనువాదకుడు చర్ల గణ పతిశాస్త్రి జననం (మ.1996).

1940 : తెలుగు గ్రంథకర్త పానుగంటి లక్ష్మీ నరసింహారావు మరణం (జ.1865).

1951 : ప్రముఖ ఉర్దూ కవి అష్ఫక్ హుస్సేన్ జననం.

1955 : ప్రముఖ రసాయనశాస్త్రవేత్త, శాంతిస్వరూప్ భట్నాగర్ మరణం (జ.1894)

1972 : మణిపూర్ రాష్ట్రంగా అవతరించింది.

2007: ప్రసిద్ధ తెలుగు సినిమా నిర్మాత డూండీ మరణం (జ.1941).

పానుగంటి లక్ష్మీ నరసింహారావు (నవంబర్ 2,1865 – జనవరి 1, 1940) ప్రసిద్ధ తెలుగు సాహితీవేత్త. సాక్షి ఉపన్యాసాలను రచించి తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యాభరణాలు అందించిన నరసింహారావు గారిని పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళిదాసు' అనీ, 'ఆంధ్ర అడిసన్' అనీ, 'ఆంధ్ర షేక్ స్పి యర్' అనీ బిరుదులతో అభినందించింది. రచ యితగా పేరు పడిన నరసింహారావు రక్తాక్షి సంవత్సరం మాఘ బహుళ పాడ్యమి నాడు అనగా 1865, నవంబర్ 2న రాజమండ్రి తాలూకా సీతానగరంలో జన్మిం చాడు. వీరి తల్లిదండ్రులు రత్న మాంబ మరియు వేంకటరమణయ్య. తండ్రి రాజమండ్రిలో పేరుపొందిన ఆయుర్వేద వైద్యులు. వీరు 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888 లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణులైనారు. తరువాత పెద్దాపురం హైస్కూలులో మొదటి అసి స్టెంటుగా ఉద్యోగం చేశారు. సారంగధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణరాఘవము, కంఠాభరణము, విజయరాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, విచిత్ర సమావేశము, విచిత్ర మరణము, బుద్ధబోధసుధ, వీరమతి, పూర్ణిమ, ప్రచండ చాణక్యము (ఇత్యాది నాట కములు). హాస్యవల్లరి, పతనము, మంజువాణి, జగ న్నాథమూర్తి, మోసము, జలజ, సాక్షి (6 భాగములు) పానుగంటిపంతులుగారు శబ్దవైచిత్ర వలచినకవి. ఆంధ్ర వచనరచనలో వీరొకక్రొత్తదారి త్రొక్కిరి. కందుకూరి వీరేశలింగము పంతులుగారు గద్యతిక్కనయేగాని యావిషయము వేఱు.

మహాభారతం

"నాకింకో విషయం అర్థం కావ ట్లేదు బావా! నాకోసం అని దాచి పెట్టుకున్న శక్తిని నాపై ప్రయోగించకుండా కర్ణుడు ఆలస్యం ఎందుకు చేసినట్టు" అడి గాడు అర్జునుడు."ఎప్పటికప్పుడు దాన్ని నీ మీద ప్రయో గించాలనే అనుకున్నాడు కర్ణుడు. ప్రయోగించమనే దుర్యోధన దుశ్శాసనాదులు చెప్పారు కూడ. కాకపోతే యుద్ధరంగంలో నీతో తలపడేసరికి తన దగ్గర శక్తి ఉన్న దన్న సంగతే కర్ణుడు మరిచిపోతూ వచ్చాడు. కర్ణు డితో పాటు యుద్ధరంగంలో కౌరవ ప్రముఖులు కూడా మరచి పోతూ వచ్చారు""మరుపా! చిత్రంగా ఉందే" "అవును! తన దగ్గర శక్తి ఉన్నదన్న సంగతి కర్ణుడు మరిచిపోవడానికి, కౌర వ ప్రముఖులు మరచిపోవ డానికీ కారణం నేనే! నీ కోసమే ఇదంతా చేశాను. ఎందుకంటే నాకు నాకన్నా నువ్వంటేనే ఇష్టం" అన్నాడు కృష్ణుడు. 'కృతజ్ఞుణ్ణి బావా" అన్నాడు అర్జునుడు.అల్లంత దూరంలో పడి ఉన్న ఘటోత్కచుని మృతదేహాన్ని చూస్తూ ధర్మరాజు దుఃఖాన్ని ఆపులేకపోయాడు. కంటికీ మంటికీ ఏకధారగా విల పించసాగాడు. మహారాజు అలా విలపించడాన్ని చూశాడు కృష్ణుడు. అతన్ని సమీపించాడు."ఏంటిది ధర్మనందనా! తప్పు! నువ్విలా విలపించకూడదు. నువ్విలా విలపిస్తే నిన్ను చూసి నీ సైన్యం నైరాశ్యంలోకి నెట్టుకుని పోతుంది. పద్ధతి కాదు! కన్నీళ్ళు తుడుచుకో! యుద్ధానికి సిద్ధం కా" అన్నాడు."ఘటోత్కచుడు చాలా గొప్పవాడు శ్రీకృష్ణా! అర ణ్యవాసంలో అతను మమ్మ ల్ని అన్ని విధాలా ఆదుకున్నాడు. అలాంటి వాడు లేకపోవడం...భరించలేకపోతున్నాను" అన్నాడు ధర్మరాజు. అంతలోనే కోపాగ్నితో రగిలిపోయాడు."ఘటోత్కచుడు, అభిమన్యుడు నాకిద్దరూ రెండు కళ్ళు. నకుల సహదేవులకంటే వారిద్దరంటే నాకు చాలా అభిమనం. అలాంటి వారి మృతికి కర్ణుడు కారకుడైనాడు. అభిమన్యుని విల్లు విరిచింది వాడే! అలాగే ఘటోత్కచుని మీదికి శక్తిని ప్రయోగించింది కూడా వాడే! వాణ్ణి వదలకూడదు. ఖండ ఖండాలుగా వాణ్ణి చీల్చి చెండాడాలి" అన్నాడు ధర్మరాజు."ఆ దుర్మార్గునికి గురుదేవులు ద్రోణాచార్యుని అండదండలు! ఛీ! గురుదేవుడు ఉండకూడదు. ఆయనంతు చూడాలి. అది భీమసేనుడు చూసుకుంటాడు. నేను కర్ణుడంతు చూస్తాను" అని రథాన్ని అటుగా కర్ణుడున్న చోటు వైపుగా పోనిమ్మని సారథిని ఆజ్ఞాపించాడు ధర్మరాజు. శంఖం పూరించాడు. రథం ముందుకు దూకింది. మెరుపు వేగంతో పయనిస్తోన్న ధర్మరాజుని చూసి ఆందోళన చెందాడు కృష్ణుడు. అర్జునుని సమీపించాడు."ఖండ ఖండాలుగా కర్ణుని చీల్చి చెండాడాలని ధర్మరాజు ఆతని మీద యుద్ధానికి సిద్ధమయ్యాడు. వెళ్ళిపోతున్నాడు. కర్ణునితో యుద్ధం అంటే ఏమనుకున్నాడో ఏమో? పద! ధర్మరాజుని మనం కాపాడుకోవాలి" అన్నాడు."పద బావా" అన్నాడు అర్జునుడు. కృష్ణుడు రథాన్ని వాయువేగంతో పోనిచ్చాడు.మహావేగంతో ముందుకు ఉరుకుతున్న ధర్మరాజు ఎదుట జాజ్జ్వల్యమాన తేజోరాశితో ప్రత్యక్షమయ్యాడు వ్యాసుడు. మహర్షి అలా ప్రత్యక్షమయ్యే సరికి చేతులు జోడించి నిల్చున్నాడు ధర్మరాజు."ఎక్కడికీ పరుగు? ఏమిటీ ఆవేశం" అన్నాడు వ్యాసుడు."మీకు తెలియనిదేముంది మహర్షి" అడిగాడు ధర్మరాజు. దానికి వ్యాసుడు నవ్వి ఇలా అన్నాడు."ఇంద్రుడు ఇచ్చిన శక్తిని కేవలం అర్జునుని కోసమే దాచి పెట్టాడు కర్ణుడు. అది అర్జునుని సంహరించి ఉంటే ఏమయ్యేవాడివి? అదృష్టం బాగుండి ఘటోత్కచుని బలి తీసుకుందది. అందుకు ఆనందించాలి. పైగా నేటితో ఘటోత్కచుని ఆయుర్దాయం తీరిపోయింది. దాంతోనే శక్తి మిషతో అతను పరమపదించాడు. నీకు శుభమే జరిగింది"మహర్షి మాటలకు మనసును చల్లార్చుకున్నాడు ధర్మరాజు. కన్నీళ్ళు పెట్టుకుని దీనంగా నిల్చున్నాడు. ఆతని దీనస్థితికి జాలి చెంది ఇలా అన్నాడు వ్యాసుడు మళ్ళీ."నేటికి అయిదో రోజున విజయం నిన్ను వరిస్తుంది. ధరణీ సామ్రాజ్యశ్రీ నీ సొంతమవుతుంది. కంగారు పడకు. ఆందోళన పడకు. ధర్మానికే విజయం""నిజమా మహర్షి" ఆనందబాష్పాలతో ప్రశ్నించాడు ధర్మరాజు."ఇది నిజం! ముమ్మాటికీ నిజం" అని వ్యాసుడు



అంతుచిక్కని శ్రీకృష్ణుని ఆనందం

రూ.284 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు

మంత్రి అయ్యన్న వెల్లడి


విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్న

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం నియోజకవర్గం, మున్సిపాలిటీల్లో ఇంటింటికి కొళాయి ఇవ్వడం కోసం రూ.284కోట్లతో వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు మంజూరు చేశామని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. సోమవారం నర్సీపట్నంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని మాకవరపాలెం, నాతవరం, నర్సీపట్నం మండలాల్లో రూ.142 కోట్లతో ఇంటింటికి కొళాయి ఇవ్వడం కోసం నిర్ణయించామన్నారు. ప్రతీ మనిషికి 50లీటర్లు ఇవ్వడమే దీని లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని 45,740 కుటుంబాలు ఉన్నాయని, వీటిలో 11,206 కుటుంబాలకు ఇప్పటికే ఇంటింటికి కుళాయిలు ఉన్నాయని చెప్పారు. ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 183 శివారు గ్రామాలకు తాగునీటి అవసరాలు నెరవేరుతాయని చెప్పారు. ఇది కాకుండా ప్రత్యేకంగా గొలుగొండ మండలంలో 9వేల ఇళ్లకు ఇంటింటికి కుళాయి ఇవ్వడానికి రూ.25 కోట్లను ప్రత్యేకంగా కేటాయించామన్నారు. 14,298 కుటుంబాలకు ఇంటింటికి కుళాయి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది కాకుండా నర్సీపట్నం మున్సిపాలిటీలో శాశ్వత ప్రతిపాదికగా తాగునీటి పరిష్కారానికి రూ.142.72 కోట్లు మంజూరు చేశామన్నారు. ప్రతీ కుటుంబానికి 135 లీటర్లు నీరు ఇవ్వాలని ఈ ప్రాజెక్టు లక్ష్యమన్నారు. నీటి సరఫరా కోసం ఏలేరు కాలువ నీటిని కోటవురట్ల మండలం యండపల్లి వద్ద ట్యాప్ చేసి నర్సీపట్నంకు మళ్లిస్తామన్నారు. ఇందుకోసం యండపల్లి వద్ద లిఫ్ట్‌పెట్టి ఏలేరు కాలువ నీటిని జోగునాధునిపాలెం కొండ పై నిర్మించే వాటర్ ట్యాంకు నింపుతామన్నారు. ఈ ట్యాంకు ద్వారా నీటిని నర్సీపట్నం పెద్దచెరువులోకి మళ్లిస్తామన్నారు. పెద్దచెరువును సమ్మర్ స్టోరేజి ట్యాంకుగా మార్పు చేస్తున్నామన్నారు. ఈ పెద్దచెరువు కింద 680 ఎకరాల ఆయకట్టు ఉందని, ఈ ఆయకట్టుకు ఎప్పటిలాగే నీటిని సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. సమ్మర్ స్టోరేజి ట్యాంకుగా మార్చడం వల్ల ఏడాది పొడవున చెరువులో నీరు ఉంటుందని, దీని వల్ల పట్టణంలో భూగర్భజలాల స్థాయి నిలకడగా ఉంటుందని అన్నారు. దీని కోసం పెద్దచెరువులో పూడికతీయడానికి చెరువు చుట్టు రాతి కట్టు నిర్మాణం, గట్టుపైన 24గంటల గస్తీ కోసం ప్రత్యేకంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ పథకం వల్ల 16168 కుటుంబాలకు ఇంటింటికి కుళాయి కనెక్షన్ వస్తుందన్నారు. నర్సీపట్నంలో మౌలిక సదుపాయాలైన కాలువలు, రోడ్లు నర్సీపట్నం మున్సిపాలిటీలో బలిఘట్టం, పెదబడ్డేపల్లి, ఇతర కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.23.44 కోట్లు మంజూరు చేశామన్నారు. వీటితో కాలువలు, రోడ్లు,మురుగునీటి నిర్వహణ, కొత్తగా పార్కుల ఏర్పాటు, శ్మశానాల అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అలాగే నర్సీపట్నం స్టేట్‌బ్యాంక్ సెంటర్ నుంచి సుబ్బారాయుడుపాలెం వరకు సెంటర్ లైటింగ్ వేయడం కోసం రూ.1.20కోట్లు మంజూరు చేశామని చెప్పారు.

మార్చి వరకు చెరకు క్రషింగ్ చేయాలి

రైతుల డిమాండ్


రైతులతో మాట్లాడుతున్న ఎండీ సన్యాసినాయుడు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని వెంకుపాలెం గ్రామంలో సహకార రైతు వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చెరకు రైతులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి వీవీ రమణ కో-ఆపరేటివ్ చక్కెర కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ సన్యాసినాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది చక్కెర కర్మాగారం గానుగాట జరుగుతుందని, దానికి అవసరమైన అనుమతులు, నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. చెరకు కొనుగోలు చేసినందుకు ప్రభు త్వం ఐదు కోట్ల రూపాయలు కేటాయించిందని, చెరకు సరఫరా చేసిన రైతులకు 14రోజులలోపే పేమెంట్ చేస్తామని, ట్రాన్స్‌పోర్టు నిమిత్తం 150 రూపాయలు ఇస్తామని రైతులకు వివరించారు. స్పందించిన రైతులు మాట్లాడుతూ తమకు ట్రాన్స్‌పోర్టు చాలా ఎక్కువ అవుతుందని, 200 రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ ఏడాది చెరకు గానుగాట మార్చి నెలాఖరు వరకు చేయాలని డిమాండ్ చేశారు. కనిశెట్టి సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ కార్మికులు రమాశంకర్, నూకేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ఆడారి అప్పారావు, స్థానిక రైతు నాయకులు ఆడారి చిన్నఅప్పారావు, ఆడారి రాము, పీలా జగ్గారావు, మళ్ల సురేష్, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా మహా భజన సమ్మేళనం-శోభాయాత్ర

ప్రారంభించిన దాడి రత్నాకర్


శోభాయాత్రను ప్రారంభిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: సమరసత సేవా ఫౌండేషన్, శ్రీ రామా వెంకటేశ్వర ఛారిటబుల్ ట్రస్టువారి ఆధ్వ ర్యంలో మహా భజన సమ్మేళనం, శోభాయాత్రను సోమ వారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలో నిర్వహించిన శోభాయాత్రను విశాఖ రైతు సమాఖ్య అధ్యక్షులు దాడి రత్నాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమై మెయిన్‌రోడ్డు మీదుగా సత్య నారాయణ థియేటర్ పరమేశ్వరి పార్కు, నిదానందొడ్డి, దేమునిగుమ్మం, కూరగాయల మార్కెట్, రావుగోపాలరావు కళామందిర్ మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంది. అనంతరం స్టేడియంలో మహా భజన సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో శ్రీనివాసానంద సరస్వతిస్వామి, రాజర్షి ఆత్మానందస్వామిలు పాల్గొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ అనే అంశంపై స్వాములు ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.విష్ణుమూర్తి, కేవీ సత్యవతి, శ్రీరామదాసు గోవిందరావు, గంగుపాం నాగేశ్వరరావు, సకలా గోవిందరావు, గంగుపాం తాతారావు, తాడి రామకృష్ణ, శరగడం సత్యనారాయణ, అనకాపల్లి డివిజన్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్, మహిళా కన్వీనర్ దాడి రాజేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కోరుకొండ సాంబశివ, జె.ధర్మారావు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలతో పట్టణంలో అంగరంగ వైభవంగా శోభాయాత్ర సాగింది. అలాగే జనసేన పార్టీ నాయకుడు కొణతాల సీతారాము ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఇటువంటి అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలకు తమవంతు సహకారం, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

బాల్యవివాహాలు ప్రోత్సహించవద్దు

ఎస్సై సత్యనారాయణ

నాతవరం, న్యూస్‌లీడర్


మాట్లాడుతున్న ఎస్సై సత్యనారాయణ

బాల్యవివాహాలను గ్రామస్థులు ప్రోత్సహించవద్దని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ కోరారు. ఈ మేరకు వెదురుపల్లి గ్రామంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. ఇది నేరమన్నారు. బాల్యవివాహాలు జరపడం వల్ల ఈ యువతి ఎన్నో ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను త్వరగా అత్తింటికి పంపించాలనే ఉద్దేశ్యంతో బాల్యంలోనే పెళ్లి చేయడం సరైంది కాదన్నారు. ఇలా చేసిన తల్లిదండ్రులు కూడా శిక్షించబడతారన్నారు. బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు తావివ్వకుండా సహకరించాలన్నారు. రానున్న సంక్రాంతి సందర్భంగా ఎటువంటి జూదం ఇతర కార్యకలాపాలకు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా పలకా రవి జన్మదిన వేడుకలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:


రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అమర్

యువకుడైన పలకారవికి వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. సోమవారం విజయరెసిడెన్సీ వద్ద గల హాలులో పలకా రవి కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన కార్యక్రమంలో రవి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో మంచి పేరు ప్రఖ్యాతులను సంపాదించారన్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అనవసర ఆర్భాటాలకు పోకుండా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అమర్‌నాథ్ అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు (జానీ) మాట్లాడుతూ హుద్‌హుద్, నీలం తుఫాన్లలో సర్వస్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుక రవి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు అమర్‌నాథ్, జానీ చేతులమీదుగా సర్టిఫికేట్లను, మెమోంటో లను అందించారు. ఈ కార్యక్రమంలో తాకాజీ ఉమామహేశ్వరరావు (బాబు), మాజీ కౌన్సిలర్లు పొలమరశెట్టి మురళీ, విల్లూరి శివ సూర్యనారాయణ, ఆళ్ల నాగేశ్వరరావు, ఆడారి కుమార్, గొల్ల శ్రీనివాసరావు, ఏవీ రత్నకుమారి పెద్ద సంఖ్యలో పలకా రవి అభిమానులు పాల్గొని రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నూకాంబిక ఆలయం వద్ద

కొత్త సంవత్సర వేడుకలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మంగళవారం ఉదయం 8గంటల నుంచి ఒంటి గంటవరకు నాయకులకు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు అందుబాటులో ఉంటారని పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు తెలిపారు. నియోజకవర్గంలో గల పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఎమ్మెల్యే పీలా అభిమానులు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనవలసిందిగా డాక్టర్ నారాయణరావు ఒక ప్రకటనలో కోరారు.

అర్హులందరికి పక్కా గృహాలు

చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి



ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఇళ్లులేని నిరుపేదలందరికి కూడా పక్కా గృహాల నిర్మాణం చేసి ఇచ్చేందుకు ఎన్టీఆర్ గృహ వసతి ద్వారా గ్రూపులు కట్టి అందజేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకు మారి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిర్మాణం చేస్తున్న గ్రూప్ హౌసులు కేటాయింపు కోసం లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఇళ్లను కేటాయించే కార్యక్రమాన్ని రమాకుమారి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలతో పాటు, గూడులేని వారికి ఎన్టీఆర్ గృహ వసతి ద్వారా ఇల్లు ఇచ్చే కార్యక్రమం కూడా పేదవారికి ఒక వరమన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులందరికి ఇల్లు కేటాయింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొటారు సాంబ, కమిషనర్ బాకూరి ప్రసాదరాజు, కౌన్సిలర్లు యల్లపు గోపీ, పందారి శ్రీను, శైలజ, బి.చంద్రరావు, పడాల గిరిబాబు, టీడీపీ నాయకులు శ్రీధర్, కొండబాబు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మున్సిపల్ బడ్జెట్ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించి 2018-2019 బడ్జెట్ చదివి వినిపించారు. మున్సిపాల్ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

భవన నిర్మాణానికి ఎంపీ నిధుల మంజూరు

ఎంపీ సోదరుడు మహేష్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:


అవంతి మహేష్‌ను సత్కరిస్తున్న వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమ సంఘ భవనానికి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఆయన సోదరుడు ముత్తంశెట్టి మహేష్ తెలిపారు. సత్యనారాయణ స్వామి కొండవద్ద మామిడితోటలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ఎటువంటి సహాయ, సహకారాలైన స్థానిక ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణల సహకారంతో అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరు చంద్రన్న భీమాలో చేరాలని పిలుపునిచ్చారు. ఇళ్లులేని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అందరికి ప్రభుత్వం ద్వారా ఇళ్లు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని మహేష్ అన్నారు. ఐదులక్షల రూపాయల నిధులు మంజూరుకు సంబంధించి ఉత్తర్వులను అధికారుల నుంచి ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి ఏమహేష్‌ను యూనియన్ సభ్యులు శాలువాతో సత్కరించి మెమోంటోను అందించారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 40 మంది వరకు శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఎలక్ట్రికల్ షాపు అధినేతల సహాయంతో సభ్యులందరికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనకళ్ల కోటేశ్వరరావు, తుమ్మి సూరి అప్పారావు, సూరంపూడి రఘురామయ్య, యాంద్ర జనార్ధన్, చింతల అప్పలరాజు, కుక్కల వెంకటరమణమూర్తి, లలిత సాయి ఎలక్ట్రికల్ హార్డ్‌వేర్ షాపు యజమానికి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక... అనకాపల్లి ఏరియా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమ సంఘం అసోసియేషన్ అధ్యక్షులుగా సూరంపూడి రఘురామయ్యను సంఘ సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా యాంద్ర జనార్ధన్, ట్రెజరర్‌గా కుక్కర వెంకటరమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్‌గా చింతల అప్పలరాజు, జాయింట్ సెక్రటరీలుగా కొణతాల బాలరామ్‌నాయుడు, ఎస్‌కే శ్రీనివాసరావు, మరికొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ అలవర్చుకోవాలి

మాజీ మంత్రి దాడి వీరభద్రరావు


విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న దాడి వీరభద్రరావు, కోరుకొండ బుచ్చిరాజు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని శాసనమండలి మాజీ ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి వర్యులు దాడి వీరభద్రరావు పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధులు దివంగత కర్రి అప్పారావు శతజయంతి స్మారకోపన్యాసం సభలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు పాఠ్యాంశాలతోపాటు అన్ని రంగాల్లోనూ ప్రావీణ్యత సంపాదించాలన్నారు. ఉన్నత లక్ష్యాల సాధనకు పోటీలు దోహదపడతాయన్నారు. 'నైతిక విలువలు-సమాజాభివృద్ధి' అంశంపై జరిగిన సదస్సులో శ్రీ శారదాగ్రంథాలయం అధ్యక్షుడు, సాహితీవేత్త కోరుకొండ బుచ్చిరాజు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా విచక్షణ, సంస్కారం, నైతిక విలువలు ఉంటాయన్నారు. చేస్తున్న పనులు, వ్యవహారాలు, దైనందిన జీవితంలో చోటుచేసుకున్న సంఘటలపై నిత్యం ఆత్మవిమర్శ చేకుకోవడం ద్వారా నైతిక విలువలు పెంపొందించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా దాడి వీరభద్రరావు, కోరుకొండ బుచ్చిరాజులు దేశభక్తి గీతాల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.ఉమాశంకర్, శ్రీ గౌరీ గ్రంథాలయం అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మళ్ల బాపునాయుడు, సహాయ కార్యదర్శి కర్రి గంగాధర్, సభ్యులు మళ్ల సాంబశివరావు, కాండ్రేగుల జగ్గారావు, కర్రి నూకరాజు, కర్రి హనుంతరావు పాల్గొన్నారు.

పోటీల విజేతలు వీరే... దేశభక్తి గీతాల ఆహ్వానపు పోటీల సీనియర్స్ విభాగంలో మొదటి స్థానాన్ని వాసవి బాలవిహార్ స్కూలు విద్యార్థులు సాధించగా ద్వితీయ, తృతీయ బహుమతులను గురుజాడ పబ్లిక్ స్కూలు, జీవీఎంసీ అనకాపల్లి జోన్ పట్టణ గర్ల్స్ హైస్కూలు విద్యార్థులు పొందారు. అదే విధంగా జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతిని వాసవి బాలవిహార్, ద్వితీయ, తృతీయ స్థానాలను జడ్‌పీహెచ్‌ఎస్ స్కూలు (తోటాడ), హిమశేఖర్ హైస్కూలు విద్యార్థులు సాధించారు.

మొరాయించిన సర్వర్లు



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: పెథాయ్ తుఫాన్ కారణంగా మత్స్యకార గ్రామాల్లో ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా అందిస్తున్న సరుకులు 50 కేజీల బియ్యం, బంగాళాదుంపలు, కేజీ ఉల్లిపాయలు, కేజీ పంచదార, అర కేజీ ఆయిల్, కేజీ ముడి సరుకులు ప్రజలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది ఇలా ఉండగా అచ్యుతాపురం మండలం పూడిమడక పరిధిలో రేషన్ డిపోలలో సంబంధించిన గత వారం రోజులుగా సర్వర్లు డౌన్ వల్ల డీలర్లు సరుకులు ఇచ్చేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ యంత్రాంగం పూడిమడక లో పర్యటించిన ప్రయత్నం ఫలించలేదు డీలర్లు రాత్రి పగలు తేడా లేకుండా సరుకులు పంపిణీ చేద్దామని ఆలోచన ఉన్నా డీలర్లకు ఏమి చేయాలో అర్థం కాక ఆలోచనలో పడ్డారు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డీలర్లు కోరారు.

ఘనంగా ఘంటసాల జయంతి


బహుమతులు అందిస్తున్న డాక్టర్ సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ హాలులో సోమవారం అమర గాయకుడు, పద్మశ్రీ ఘంటసాల 96 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కె.విష్ణుమూర్తి, డాక్టర్ సత్యవతి దంపతులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘంటసాల తెలుగువారి ఖ్యాతిని, తెలుగు చలన చిత్రరంగాన్ని తన పాటలు, పద్యాలు ద్వారా ఉన్నత స్థానానికి చేర్చిన మహా గాయకుడని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, తెలుగు సినిమా పాటల పోటీల విజేతలకు ముఖ్య అతిథులు డాక్టర్ కేవీ సత్యవతి, డాక్టర్ కె.విష్ణుమూర్తి, న్యాయవాది బైపా అరుణ్‌కుమార్, స్టేట్ మీడియా క్లబ్ ఛైర్మన్ సన్‌మూర్తి చేతులమీదుగా బహుమతులు అందించారు. సిద్ధార్థా సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శీలామానీలు, బొట్టా శ్రీనివాసరావు, ఆర్.మల్లేశ్వరరావు, కదరి రాము తదితరులు పాల్గొన్నారు.

మహా సౌరయాగం ఏర్పాటు


రాటమూహూర్తంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీలా సతీమణి విజయలక్ష్మి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీసౌర పంచాయతన మహాయాగం రాట మూహుర్తంనకు స్థానిక శాసన సభ్యులు పీలా గోవింద సత్యనా రాయణ సతీమణి విజయలక్ష్మి చేతులమీదుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీసేవ సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రాము, వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు పెదబాబు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాల్లో వర్మీ కంపోస్టు సిద్ధం

గొలుగొండ, న్యూస్‌లీడర్

మండలంలోని చెత్త నుంచి సంపద కేంద్రాల్లో వర్మీ కంపోస్టు అమ్మకానికి సిద్ధంగా ఉంది. పాకలపాడు, చీడిగుమ్మల, ఏటిగైరంపేట, జోగుంపేట, కొత్తఎల్లవరం గ్రామాల్లో గల కేంద్రాల్లో సుమారు 20 టన్నులకు పైగా వర్మీ కంపోస్టు విక్రయించనున్నట్లు ఆయా గ్రామాల కార్యదర్శులు తెలిపారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

కోటవురట్ల, న్యూస్‌లీడర్

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు డిమాండ్ చేశారు. ఒంగోలులో జరిగిన బిజెపి యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో యువత ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించామన్నారు. టీడీపీ నాలుగున్నరేళ్ల పాలనలో ఉద్యోగాలు కల్పించలేకపోవడం దారుణమన్నారు. వెంటనే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులునక్కా సత్యనారాయణ, యువమోర్చ మండల అధ్యక్షులు పైల కనకరాజు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వాసవి క్లబ్ వనిత కెసిజిఎఫ్ వైజాగ్ ఫెమినాకు సోమవారం నూతన కార్యవర్గం ఎన్నికైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ మాజీ గవర్నర్ ఎం రవికుమార్, నర్సింహమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షురాలుగా బివి పద్మావతి, కార్యదర్శిగా సిహెచ్ చందన, కోశాధికారిగా కె సాహిత్య ప్రమాణ స్వీకారం చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా వివేకానంద హాస్పిటల్‌లో ఉన్న గర్భిణీకి రూ. 2 వేలు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూసర్ల నారాయణరావు, నాగేశ్వరరావు, కె సత్యలక్ష్మి, కె పార్వతి పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: అప్పరాజపురం వృద్ధాశ్రమానికి చెందిన వృద్ధులకు రగ్గులు వితరణగా అందించారు. మండలంలోని వడ్డాది శ్రీ కేఏడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమకూర్చిన రగ్గులను స్థానిక మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, పీసీసీ కార్యదర్శి దొండా రాంబాబు, ఎస్ఐ డి.కృష్ణారావు, ట్రైనీ ఎస్ఐ గోపాలరావులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సేవానిరతిని అభినందించారు. పూర్వ విద్యార్థి నాళం రమేష్ మాట్లాడుతూ ఈ పాఠశాల ఏర్పాటై కొద్ది నెలల్లో 60 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంలో పాఠశాల 60వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. పిఎంఎన్ మోడల్ స్కూల్, శ్రీచైతన్య స్కూల్ కరస్పాండెంట్లు పి.రమణ, సిహెచ్ రాంబి, మాజీ వార్డు సభ్యుడు దొండా గిరిబాబు, పూర్వ విద్యార్థులు దాడి రమేష్, ఎస్.రత్తయ్య, డి.దుర్గాప్రసాద్, బత్తుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి బోనస్ అందజేత



కశింకోట, న్యూస్‌లీడర్: విశాఖ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు మండలంలోని కొత్తపల్లి, బుచ్చియ్యపేట, జమాదులపాలెంలో 808 మంది పాడి రైతులకు 16,76,588 రూపాయలను విశాఖ డెయిరీ డైరెక్టర్, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణారావు, డెయిలీ అనకా పల్లి యూనిట్ మేనేజర్ రెడ్డి వర ప్రసాద్ చేతులమీదుగా సోమవారం పంపిణీ చేశారు. 2017 ఏప్రిల్ నుంచి మార్చి 2018 వరకు పాలు సరఫరా చేసిన రైతులకు రెండు రూపాయల పాల బట్వాడ సొమ్మును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.రాంబాబు, సంఘ అధ్యక్షులు బుదిరెడ్డి రామారావు, కల్లపల్లి సత్యనారాయణ, పరవాడ రాము, వేతన కార్యదర్శులు కరక సోమునాయుడు, శ్రీను సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా

నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

సిఐ ఉదయ్‌కుమార్

కే.డి.పేట, న్యూస్‌లీడర్: నూతన సంవత్సర వేడుకల పేరిట అశ్లీల నృత్యాలు, మహిళల పట్ల అసభ్యకర ప్రవర్తన, స్పీడ్ డ్రైవింగ్ వంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలుంటాయని కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. శాంతిబద్రతలకు విఘాతం, అల్లర్లు సృష్టించకుండా యువత నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు. అల్కోమీటరులో ఆల్కాహాల్ శాతం 30కి మించితే కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై చర్యలుంటాయన్నారు. ప్రధాన కూడళ్ల వద్ద పోలీసుల తనిఖీలు ఉంటాయని తెలిపారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ముగిసిన నిర్విరామ సంగీత విభావరి

స్థానిక ప్రేమసమాజం ఆడిటోరి యంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలు కుతూ మెలోడి క్రియేటర్స్ సినీసంగీత సంస్థ ఆధ్వర్యంలో 12గంటల స్వరాభిషేకం కార్యక్రమం నిర్విరామంగా సాగింది ఈ కార్యక్రమానికి వాసు పల్లి రవికుమార్, డా, ఎస్కె బాబులాల్, కె వరలక్ష్మి అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గాయకులను సత్కరించారు



యువత అన్నింటా రాణించాలి

వైకాపా విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; యువత చదువుతో పాటుగా క్రీడా వంటి మిగతా అన్ని రంగాల్లో రాణించాలని వైకాపా విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎమ్‌వీవీ సత్యనారాయణ యువతను ఉద్దేశించి అన్నారు. ఈ నెల 21న వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కారించుకొని వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ నేతృత్వంలో పశ్చిమ నియోజకవర్గంకు చెందిన యువతకు క్రికెట్ టోర్నీ పోటీలను శ్రీహరిపురం కోరమండల్ ఎదురుగా ఉన్న వాకర్స్ క్లబ్‌లో మైదనంలో ఏర్పాటు చేశారు. పది రోజులుగా సాగుతున్న ఈ టోర్నీలో మొత్తంగా 120జట్లుతో, సుమారుగా వెయ్యి క్రీడాకారులు పాల్గొని పోటీపడి ఉత్కంఠతో సాగిన పోటీలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ టోర్నీలో ప్రథమస్థానంలో మళ్ల ఫాలోవర్స్ జట్టుకు నిలవగా, ద్వితీయ స్థానాన్ని క్లాసిక్ జట్టు కైవసం చేసుకొంది. విజేతగా నిలిచిన ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలిపొందిన జట్లుకు ఎమ్‌వీవీ సత్యనారాయణ చేతుల మీదుగా రూ.20వేలు, రూ.15వేలును అందజేశారు. ఎటువంటి ఆటంకం లేకుండా పోటీలను విజయవంతంగా నిర్వహించిప వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్‌ను అభినందించారు. ఈ గెలుపొందిన జట్టు వచ్చేనెల 6న నగరంలో జరగనున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ పోటీలలో పాల్గొంటారని ఎమ్‌వీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం మళ్ల మాట్లాడుతూ వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువత ప్రాధాన్యతకు పెద్దపీట వేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైకాపా నాయకులు తైనాల విజయ్‌కుమార్, వైకాపా జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బదీ(న్రాథ్, పార్టీశ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున యువత పాల్గొన్నారు.



విజేతలకు ట్రోఫీ అందిస్తున్న ఎంవీవీ సత్యనారాయణ, మళ్ల విజయప్రసాద్

హైందవ సాంప్రదాయానికి కృషి చేస్తా

శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : హైందవ సంప్రదాయ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు.మార్గశిర మాసోత్సవాలను పురస్కరించుకుని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పండిత గోష్ఠి నిర్వహించారు. అర్చకులు తమ కర్తవ్యాలను త్రికరణ శుద్ధిగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్‌జె మాధవి, ఆలయ అధికారులు రాంబాబు, పి రామారావు, సూర్యకుమారి, పర్యవేక్షకులు అప్పల నర్సింహరాజు, ఏఈ కెఎస్‌ఎన్ మూర్తి, వేద పండితులు అవధానులు, భీమశంకర శాస్త్రి, వెంకటేశ్వరఘనాపాటి, హనుమాన్‌శర్మ, కోట పంచముఖశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు కె శ్రీనివాసశర్మతదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి అభిషేకం చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి

బడుగు బలహీన వర్గాల ఆశాజీవి చంద్రబాబు

టీడీపీ నాయకుడు మేడపాటి



సభ్యత్వ నమోదు కార్డులు అందజేస్తున్న కృష్ణారెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రజా సంక్షేమానికి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్రముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలూ కృషి చేస్తున్నారని టీడీపీ నాయకుడు, స్వాతిప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు. ఉత్తర నియోజకవర్గం పరిధి అక్కయ్యపాలెం 32వార్డు రామచంద్రనగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్నప్పటికీ పెద్ద ఎత్తున ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. నూతనం గా ఏర్పడిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తమీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలు గు మహిళా అధ్యక్షురాలు అన్నంరెడ్డి వాణీ, అన్నంరెడ్డి నాగార్జున, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పోరుబాట

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏపీస్టేల్ మోడల్ స్కూల్‌టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా కమిటీ సమావేశం యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి గిరిధర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్ కిషోర్‌కుమార్ పాల్గొన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనకు యూటీఎఫ్ పోరాటా లు చేస్తుందన్నారు. పెండింగ్‌లో వున్న రణస్థలం, భామిని, పోలాకి ఉపాధ్యాయుల పెండింగ్ సర్వీస్ క్రమబ ద్ధీకరణ, సిఎఫ్‌ఎంఎస్ సకాలంలో బిల్లులు ట్రెజరీకి చేరేలా చర్యలు తీసుకోవాలని, వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి సకాలంలో జీతాలు చె ల్లించాలని డిమాండ్ చేసారు. స్కూళ్లను ప్రభుత్వ ఆధీ నంలోకి తీసుకుని ఎమ్మెల్సీ కమిటీ సిఫార్సులు అమ లుచేసి 010పద్దు ద్వారా జీతాలు సర్వీసు నిబంధనలు అమలుచేయాలన్నారు. జనవరిమాసంలో చేపట్టబోయే పోరాటాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గుంట లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బడగల సురేష్, ట్రెజరర్ పట్టురాజు, వైస్ ప్రెసిడెంట్ పి లక్ష్మునాయుడు, రత్నకుమారి, ఆర్ మోహనరావు, భవాని, వసుధారాణి, ఉషారాణి, నీలయ్య పాల్గొన్నారు



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టు కాలనీ ఏర్పాటు

మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా విశాఖ జిల్లా నర్సీపట్నంలో జర్నలిస్టుల కాలనీ ఏర్పాటు కావడం మంచి పరిణామమని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినరాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆంధ్రప్రభ బ్యూరొ చీఫ్ ఎపిడబ్ల్యుజే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్లశ్రీనుబాబు, ఎపియు డబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి రాము నర్సీపట్నం పాత్రికేయులతో కలసి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, సరైన వేతనాలు లేకపోయినా సమాజం కోసం ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధి గా ఉన్నారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు మంజూరు చేయడం నా అదృష్టంగా భావిస్తునానని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఒక పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పథకంలో ప్రతి జర్నలిస్టులు సొంత ఇంటి కలను నెరవేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఏపియుడబ్ల్యూజె జిల్లా నాయకులు నన్ను ఎప్పుడు కలసిన ఏజన్సీలో పనిచేస్తున్న గిరిజనేతరులైన విలేకర్లకు ఇళ్ల స్థలాలు కావాలని మైదానం ప్రాంతంలో పట్టాలు కావాలని కోరడం న్యాయమైన డిమాండ్ అని అన్నారు. తప్పనిసరిగా ఈ విషయంలో వీరికి పట్టాలు ఇవ్వడానికి కృషి చేస్తానని అన్నారు. రాజకీయాల్లో ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడడమే నాయకుడు విలువను పెంచుతుందన్నారు. అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలని మోడల్‌గా గ్రీన్ జర్నలిస్ట్ కాలనిగా ఉండాలన్నారు. ఈ కాలనీ అభివృద్ధి కోసం సహకరిస్తామన్నారు. ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము, జిల్లా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ ఏజన్సీలో పనిచేస్తున్న గిరిజనేతరులైన విలేకర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అనంతరం 44 మంది విలేకర్లకు ఇంటి స్థలాల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం తహశీల్దార్ వి.వి. రమణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము. జిల్లా అధ్యక్షులు సి హెచ్ బి ఎల్ స్వామి, ఏపీ అధ్యక్ష కార్యదర్శులు లంక శివ కుమార్, చింతల కిషోర్ కుమార్, విశాఖపట్టణ అధ్యక్షుడు నారాయణ, ఈరోథి ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి బి ఈశ్వరరావు, ఎపిబిజెఎ రూరల్ అధ్యక్షుడు బి నాయుడుబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాజు, ఏడి బాబు, ఇంటిస్థలల పర్యవేక్షణ కమిటీ చైర్మన్ జిటివిఎస్‌ఆర్ కె రాజు, వైస్ చైర్మన్ పి మురళి, సెక్రెటరీ కె.శేఖర్,ట్రెజరర్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జామిశెట్టి శ్రీధర్, నాయుడు, బి.రామ్‌కుమార్, చింతపల్లి ఏపిఎమ్‌జెఎ అధ్యక్ష కార్యదర్శి వనరాజు, రమేష్ చౌదరి, అధిక సంఖ్యలో ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అయ్యన్న



విద్యనందించడం ప్రభుత్వ బాధ్యత:నరవ



మాట్లాడుతున్న నరవ ప్రకాశరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రముఖ బాలల హక్కుల ఉద్యమకారుడు, నోబుల్ శాంతి బహుమతి విజేత కైలాస్ సత్యార్ధి రూపొందించిన ది ప్రైస్ ఆఫ్ ఫ్రీ చిత్రాన్ని బాలల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాపాహెూం ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నవర ప్రకాశరావు మాట్లాడుతూ బాలల గురించి, వారి అభివృద్ధికి ఆలోచించి వారికోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాయని దానిలో భాగంగా విద్యాహక్కు చట్టాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రతి ఒక్క బాలకు విద్యనందించడం ప్రభుత్వ బాధ్యతన్నారు. భారతీయుడైన కైలాస్ సత్యార్ధిక బాలల అంశంపై ప్రధ మంగా రూపొందించిన లఘు చిత్రానికి నోబుల్ బహు మతి ఇచ్చారన్నారు. ఈలఘుచిత్ర ప్రదర్శన ప్రతి పాంశాలలో ప్రదర్శించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనను పాపాహెూం అధ్యక్షులు పి సత్యనారాయణ, బివిఎఫ్ ఉపాధ్యక్షులు పడాల వెంకటేశ్వరరావు, బాలలు, ఉపాధ్యాయులు వీక్షించారు.

ఆర్డీఓను కలిసిన కిరణ్‌కుమార్

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్ అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి కంచరాన కిరణ్ కుమార్ శ్రీకాకుళం జిల్లా టెక్కలి ప్రాంతానికి చెందిన ఆర్డీవో వేంకటేశ్వరావును మర్యాద పూర్వకంగా కలిసారు .ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి ముందస్తుగా నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు .అదే విధంగా పలాస ఎం ఆర్వో కళ్యాణ చక్రవర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో సాయి సైఇన్తిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచరాన చిన రాజారావు జె .దుర్గ ప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు కంచరాన భాస్కర్రావు చలపతిరావు తదితరులు వున్నారు.



ఏబీఎం విద్యార్థుల ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక సేవా శిబిరం

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్ ఏబిఎం జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు 4వ రోజు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా ఆదివారం బుచ్చన్నపాలెం, సీతయ్యపాలెం గ్రామాల్లో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఇంటింటికి వెళ్లి ఆరోగ్యం, పరిశుభ్రతపై గ్రామస్థులకు వివరించారు. అనంతరం వాటర్ ట్యాంకు, బార్‌వెల్స్, నూతుల వద్ద మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి శుభ్రం చేశారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రతపై గ్రామస్థులకు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ అంకంరెడ్డి గిరిబాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రామకృష్ణ, సత్యనారాయణ, వాలంటీర్లు పాల్గొన్నారు.




కాలువలను శుభ్రం చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు పాటించాలి

నర్సీపట్నం ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్

నర్సీపట్నం, న్యూస్‌లీడర్ నర్సీపట్నం పట్టణ ప్రజలు ఆనందంగా, ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గనే సమయంలో తమ ఆనందంతో ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూడాలని నర్సీపట్నం ఏఎస్పీ కె.ఆరీఫ్ హఫీజ్ కోరారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంవి.యాక్టు చట్టం ఉల్లంఘించి వాహనాలు నడిపినా, మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినా, ఆల్కోమీటరులో ఆల్కహాల్ శాతం 30 పైబడిన వారిపై(బ్రీత్ ఎనలైజర్ పరికరం ద్వారా), వేగంగా, నిర్లక్ష్యం వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అయిన వారిని, లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్ల పట్ల వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ముఖ్యమైన ప్రదేశాలలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిం చిన వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సదరు వాహనాలను స్వాధీనం చేసుకొని, వారిని కోర్టులో ప్రవేశపెట్టి,వారిపై శిక్షలు పడే విధంగా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా యువత దీన్ని దృష్టిలో పెట్టుకొని సంయమనం వహించాలని ఇతరు లకు సమస్యలు కలిగించరాదని అన్నారు. వేడుకల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, యువత అవాంఛనీయ ఘటనలు పాల్పడినా, తీవ్ర కఠిన చర్యలు చేపడతా మన్నారు. అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ఆ శ్లీలతకు చోటు లేకుండా చూడాలన్నారు. పోలీసులని బంధనలు తప్పని సరిగా పాటించాలని ఏఎస్పీ కోరారు.



ముగిసిన ట్రయథ్లాన్ పోటీలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్రస్థాయి ట్రయథ్లాన్ పోటీలు బీచ్‌రోడ్డు ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ముగిసాయి.స్విమ్మింగ్, పరుగు సైక్లింగ్ విభాగాల్లో మహిళలు, పురుషులకు పోటీలకు జరిగాయి. సిహెచ్‌శేఖర్ ప్రధమ, సిహెచ్ ఆశిష్ ఠాకూర్ ద్వితీయ, పికృష్ణ తృతీయ స్థానాల్లో నిలవగా డాక్టర్ కెకె కృష్ణచైతన్య, డి రాకేష్, కె సాయికుమార్ తర్వాతిస్థానాల్లో నిలిచారు. మహిళల విభాగంలో ఐ నిహారిక ప్రధమ స్థానంలో నిలిచింది. విజేతలకు ట్రోఫీలు, పతకాలను సుప్రీం మెరైన్ ట్యాంకర్స్ ఎండీ కె సుథాకర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సిహెచ్ బెనర్జీబాబు, దానయ్య, అప్పలరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జింక్‌లో బాక్సింగ్ పోటీలు ప్రారంభం



బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న సురేష్ యాదవ్

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; జీవీఎంసీ 46వ వార్డు గాజువాక డిపో పరిధి జింక్ క్రీడా మైదనంలో జింక్‌క్లబ్‌లో క్లబ్ సభ్యులు తోణంగి వెంకటరమణ సారథ్యంలో రెండు వారాల పాటు జరగనున్న చిన్నారుల బాక్సింగ్ పోటీలలో ముఖ్యఅతిథిగా హజరైన 47వ వార్డు వైకాపా అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. రెండువారాల పాటు జరిగే ఈ పోటీలలో సుమారుగా అన్ని క్లబ్‌ల తరుపున 500మంది చిన్నారులు పాల్గొంటారని జింక్‌క్లబ్ సభ్యులు ఈ బాక్సింగ్ పోటీల నిర్వహకులు తెలిపారు. ఈ పోటీలలో విజేతలైన చిన్నారులకు బహమతులతో పాటుగా ప్రశంస పత్రాలను అందజేయు నున్నాట్లు పేర్కొ న్నారు. అనంతరం మొదట రోజుల పోటీలలో పాల్గొన్న చిన్నారులకు పుర్రె సురేష్‌యాదవ్ బాక్సింగ్ కిట్లులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్‌లు నూకరాజు, సంతోష్, సన్నీ, వైకాపా నాయకులు ఎదురు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది రాముకు ఘంటసాల ఆత్మీయ పురస్కారం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :ప్రముఖ సంఘ సేవకులు, న్యాయవాది కదిరిరామును సా మాజిక సేవా రంగానికి గాను పద్మశ్రీ ఘంటసాల ఆత్మీయ పురస్కారంతో గౌరవించారు. ఈ కార్యక్రమం అనకాపల్లిసిద్ధార్ధ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించారు. గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల 96వ జయంతి సందర్బంగా కదిరి రామును దుశ్వాలువ కప్పి పుష్పగుచ్ఛం, మెమెంటో అందచేసారు. ఈ సందర్బంగా కదిరిరాము మాట్లాడుతూ వ్యక్తుల వ్యక్తిత్వాన్ని తెలిపేది, నిలిపేది సామాజికసేవేఅన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న యూనియన్‌బ్యాంక్ ఆఫ్ఇండియా సీనియర్ మేనేజర్ డి రుద్రప్రసాద్‌ను సత్కరించారు. సిద్ధార్థ సోషల్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగ భూషణం అధ్యక్షత వహించారు. సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివేకా నంద ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు డా.కె విష్ణు మూర్తి, కార్యదర్శి కెవిసత్యవతి, ఎపిస్టేట్‌బార్‌కౌన్సిల్ సభ్యులు, న్యాయవాది బైపా అరుణ్‌కుమార్, గురుదేవ్ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు రాపర్తి జగదీష్‌బాబు, సోషల్ మీడియా క్లబ్ స్టేట్‌చైర్మన్ సన్‌మూర్తి హాజయరయ్యారు. సామాజికసేవలో విద్యార్థుల పాత్రం అనే అంశంపై జిల్లాస్థాయి వ్యాసరచనపోటీలు, తెలుగుసినిమాపాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అతిధుల చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సేవకులు, రాజకీయప్రతినిధులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రామును సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

బాల్‌బ్యాడ్మింటన్ విజేత ఈకోరైల్వే జట్టు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అఖిల భారత రైల్వే బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తూర్పుకోసా రైల్వే జట్టు విజేతగా నిలిచింది, రెండవస్థానంలో దక్షిణమధ్యరైల్వే, మూడవ స్థానంలో సౌతర్న్ జట్టు, నాల్గోస్థానంలో ఐసీఎస్ జట్టు నిలిచాయి. ఫైనల్స్‌లో తూర్పుకోస్తా రైల్వేజట్టు 35-25, 28-35, 35-31 పాయింట్లతో దక్షిణమధ్యరైల్వే జట్టుపై విజయం సాధించింది. ఈ ముగింపు కార్యక్రమంలో డీఆర్‌ఎం ఎంఎస్ మాథూర్ ముఖ్య అతిధిగా హాజరై విజేతల కు ట్రోఫీ, పతకాలు, నగదు అందచేసారు. ఈపోటీలకు తూర్పుకోస్తా రైల్వే ఆతిధ్యం ఇవ్వడం గర్వంగా వుం దన్నారు. రైల్వే క్రీడాధికారి సక్కీర్ హుస్సేన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ జి సునీల్‌కుమార్, రైల్వే క్రీడా సంఘం ప్రధాన కార్యదర్శి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



త్రినాథ్ సేవలు ప్రశంసనీయం

గాజువాక, న్యూస్‌లీడర్ : విశాఖ ఉక్కుకర్మాగారంలో గడచిన 32 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన అసిస్టెంట్ మేనేజర్ పదవీవిరమణ పొందిన అనపర్తి త్రినాధరావును పలువురు అభినందించారు. పెదగంట్యాడలో జరిగిన కార్యక్రమంలో మాజీశాసనసభ్యులు తిప్పలగురుమూర్తిరెడ్డి, తిప్పల చిన అప్పారావు, ఐఎన్‌టియుసి, ఏఐటియుసి నాయకులు మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, యెర్లేటి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు తిప్పలనాగిరెడ్డి, వైవిరమణ, టిడీపీ నాయకులు పులి వెంకట రమణరెడ్డి త్రినాథ్‌ను అభినందనలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా త్రినాథ్ దంపతులనుఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పలుసంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



త్రినాథ్‌ను సత్కరిస్తున్న తిప్పల గురుమూర్తి

డ్వాక్రా బజార్‌కు విశేష స్పందన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్‌కు విశాఖ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. రుచితోపాటు ఆరోగ్యాన్ని అందించే విభిన్న ఆహార పదార్థాలు సరస్‌లో విక్రయాలు చేస్తున్నారు. పూతరేకులు, తాటిబెల్లం, మాడుగుల హల్వా, బీట్‌రూట్, టమాట, అల్లం, కరివేపాకు, కాకరతో చేసిన చిరుతిళ్లు గోదావరి జిల్లాల వారు విక్రయిస్తున్నారు. కంద, దొండ, చింతకాయ, మిక్సడ్ వెజ్, చిన్న ఉల్లిపాయలు, కొత్తిమీర, క్యాబేజి, కాకరకాయ పచ్చళ్లు గుంటూరు, ప్రకాశం జిల్లాల వారు విక్రయిస్తున్నారు. నూపప్పు ఉండలు, గారి సంకటి, జొన్న రొట్టె, పొంగడాలు, ఉగ్గాని బజ్జిలు రాయలసీమ రుసులుతో అందిస్తున్నారు. గోదావరి జిల్లాల ప్రత్యేకతనుచాటే కాకినాడ కాజా, కాజా, గిరిజనులు సాగుచేసే చిరుధాన్యాలు, రాగి పిండి మిక్సర్, కర్రపెండలం చిప్స్, జొన్న పిండి మిక్సర్, రాగి చెక్కలు వంటివి ఒంగోలుకు చెందిన స్వయం సహాయక సంఘాలు విక్రయించడం జరుగుతోంది. నాటు ఆవుపాల కోవాను చిత్తూరు వారు,రెయ్యి, కొర్రమేను, నాటు కోడి ఊరగాయలు గోదావరి జిల్లాల వారు, అరిశలు కృష్ణాజిల్లా మహిళలు, విశాఖ మహిళలు కొత్తిమీర, కరివేపాకు, టామట, జీలకర్ర వేసి తయారు చేసిన వడియాలు, బాంబూ చికెన్‌ను గిరిజన మహిళలు విక్రయింస్తున్నారు. వీటిని కొనుగోలు చేయడానికి నగరవాసులు విపరీతంగా ఆసక్తి చూపుతున్నారు.





నిర్మాత దిల్‌రాజుకు ఊడిగం చేసిన జిల్లా యంత్రాంగం

విశాఖ ఉత్సవ్ వేదిక మీద ఎఫ్ -2 ఆడియో ఫంక్షన్

తన పరపతిని పెంచుకోవడానికి వేదికను అప్పగించేసిన మంత్రి గంటా

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: గంటా వ్యక్తిగత ఉనికిని చాటుకోవడానికి, తన ఉన్నతిని సినీరంగంలో పెంచుకోవడానికి స్వయంగా జిల్లా కలెక్టర్ తోపాటు యంత్రాంగాన్ని కూడా విశాఖఉత్సవ్ సాక్షిగా బంట్రోతులను చేసేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశాఖ ఉత్సవ్ ముగింపు కార్యక్రమంలో ప్రైవేటు కార్యక్రమం, కమర్షియల్ ప్రోగ్రాం సినిమా ఆడయో రిలీజ్ ఫంక్షన్ కాని చ్చేశారు. దిల్‌రాజు నిర్మాతగా వ్యవ హరిస్తున్న ఎఫ్2 సినిమా ఆడియో ఫంక్షన్ ని ఉత్సవ్ ప్రధానవేదిక పై జరపడాన్ని నగర ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పరమైన కార్యక్రమం కాబట్టి గత నెలరోజులుగా జిల్లా కలెక్టర్, జీవిఎంసీ కమీషనర్, విఎంఆర్‌డిఏ వైస్‌చైర్మెన్, జాయింట్ కలెక్టర్, వివిద శాఖల జిల్లాస్థాయి అధికారులు తల మునకలై ఏర్పాట్లు చేశారు.ప్రభుత్వధనం సుమారు రూ.4.5కోట్ల రూపాయలు వెచ్చించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నానా అవస్థలు పడ్డారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి హాజరై ప్రారంభోప న్యాసం చేశారు. ఇలాంటి కార్యక్రమంలో కేవలం రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తన ఉనికిని చాటుకోవడానికే ఇలాంటి ఈవెంట్లకు అవకాశం కల్పించినట్లు విమర్శకులు బావిస్తున్నారు. ఇది ఇలావుంటే ఏదైనా ఫ్రీరిలేజ్, ఆడియో ఫంక్షన్ చేయాలంటే నిర్మాతకు సినిమా తీసినంత పనైపోతోంది. సుమారు నలబైలక్షల రూపాయిల వరకూ ఖర్చుకూడా అవుతుంది. అందునా సినీ పరిశ్రమ హైదరాబాద్ లోవుంటే విశాఖలో ఫంక్షన్ చేయాలంటే నెలరోజులు ముందు నిర్మాత, ఆర్గనైజింగ్ కమిటీ ఇలా చాలామంది వచ్చి స్థలపరిశీలన చేసుకుని, పోలీస్, జీవీఎంసీ తదితర వివిద విభాగాల అనుమతులు తీసుకుని ఫంక్షన్ ఏర్పాట్లుచేసుకోవాలి. ఫంక్షన్ జరపబోతున్నట్లు ప్రచారం చేసుకోవాలి. ఒక ఫంక్షన్ చేయాలంటే ఇలా పెద్ద తతంగమే అవుతోంది. కాని మన మంత్రి వర్యుల పుణ్యమా అని దిల్‌రాజు పంటపండింది. వడ్డించన విస్తరిలో వున్న అన్నం తినేసి ఎంగిలాకులు వదిలిపోయినట్లు ఫంక్షన్ ముగిం చుకుని చాలా దర్జాగా చిత్రయూనిట్ అంతా వెళ్ళిపోయారు. విశాఖఉత్సవ్ అధ్యక్షస్థానంలో అంతా తానై నడిపించాల్సినా జిల్లా కలెక్టర్ ఆడియోఫంక్షన్ జరుగుతున్నంతసమయం చాలా దూరంగా ఒక సాదీసీదా మనిషిగా సుమారు గంట సమయం గడపాల్సివచ్చింది. చిత్ర యూనిట్ అంతా వెళ్ళారా లేదా అని చూసుకుని కలెక్టర్ ప్రధాన వేదికకు రావడం జరిగింది. సమయం మించి పోతుండటంతో అట్టహాసంగా చేసుకోవాల్సిన ముగింపు వేడుకలను సాధాసీదాగా కానిచ్చేశారు. యాంకర్ సుమా ఆహ్వానించినప్పటికీ కలుక్టర్ మాత్రమే వేదికపైకి వెళ్ళలేదు. సత్యసాయి శ్రీనివాస్ ని పీడీ హెూదాలోనే యాంకర్ పిలవగానే డిఆర్‌డిఏ పీడీ హెూదాలో ఆడియోఫంక్షన్లో పాల్గొన్నారు. ఇతనితో పాటు పర్యాటకశాఖ అధికారిణి పూర్ణిమ, రాదాకృష్ణమూర్తి కూడా యాంకర్ పిలవగానే వాలిపోయారు.వీరంతా ప్రభుత్వ కార్యక్రమనికి పనిచేస్తే వాళ్ళని గంటా తన పుణ్యమాఅని దిల్‌రాజుకి బంట్రోతులుగా మార్చేశాడు. ఇక డిఆర్‌డిఏ పీడీ సత్యసా యిశ్రీనివాస్ వేదికసాక్షిగా స్వామిభక్తిని చాటేసుకున్నారు.తనకి గత 20 సంవత్సరాలుగా ఇక్కడే విశాఖ నగరంలోనే వుంటూ ఉద్యోగం చేయడానికి కారణం మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావేనని బాహాటంగానే చెప్పేశారు. తన యాక్టింగ్ ఉద్యోగంలో చాలని సినామాల్లో చూపించాలని మంత్రి చెప్పారని నిజాన్ని కూడా చెప్పేశారు. అడిగినప్పుడల్లా షూటింగ్‌లకు వెళ్ళమని కలెక్టర్ సెలవులు మంజూరు చేసేస్తున్నారట. ఇక దిల్ రాజైతే గంటా పిలిచిన వెంటనే విశాఖలో వాలిపోతారట. ఎందుకు వాలిపోరు. ఇలా అధికారులను బం ట్రోతులను చేసి అప్పజెప్పేస్తే ఎన్నిసా ర్లయినా వాలిపోతారని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇదంతా గంటా ఇమేజ్‌ని, వ్యక్తిగత పరపతిని కాపాడు కోవడానికే నని తేటతెల్లమైంది. పోనీ చిత్ర నిర్మాత ఏమైనా స్పాన్సర్ చేశారాఅంటే అదీలేదు. స్పాన్సర్లం దరికీ ఉత్సవ ముగింపు కార్యక్రమంలో శాలువాతో సన్మానాలు చేశారు. ఈవరుసలో చిత్రబృందం కనపడ లేదు. ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు కార్యక్రమాన్ని చేసుకుంటున్న జిల్లా అధికారుల హెూదాను, మెజిస్ట్రేట్ హెూదాను తాకట్టుపెట్టినట్లయింది. రాత్రనకా పగలనకా కష్టపడి, ప్రారంభంరోజున అధికారులు పరుగులు పెట్టి పనులు చేశారు. పనిచేసి వేదిక సిద్దం చేసిన అధికారులకు చిత్రని ర్మాత కనీసం వేదికసాక్షిగా సన్మానించారా అంటే అదీలేదు. గంటా తన వైఖరి మార్చుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.



విశాఖ ఉత్సవ్ ప్రధాన వేదికపై ఎఫ్-2 ఆడియో రిలీజ్ ఫంక్షన్‌లో పాల్గొన్న మంత్రి గంటా శ్రీనివాసరావు

లీడర్ ఎఫెక్ట్: మొత్తానికి వారికి చోటు దక్కింది !

ఎట్టకేలకు జిల్లా యంత్రాంగం యూటర్న్ తీసుకుంది. .కేవలం రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు జపంలోనే తరిస్తూ మిగిలిన ఇద్దరు జిల్లా మంత్రులకు విశాఖ ఉత్సవ్ ప్రధానద్వారం వద్ద కనీసం ఫోటోలు కూడా పెట్టకపోవడంతో లీడర్ దినపత్రికలో 'వీరికిచోటేది'అనే శీర్షిక ప్రచురితమైంది. లీడర్ వార్తకు స్పందించిన జిల్లా యంత్రాంగం తక్షణమే జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు అయ్యన్నపాత్రుడు, కిడారి శ్రవణ్‌కుమార్ లతోపాటు జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి చినరాజప్ప ఫోటో ఫ్లెక్సీలను ప్రధానవేదిక పై ఏర్పాటుచేశారు. అదేవిదంగా 'కలెక్టరా కార్యకర్తా' అనే వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ముగింపురోజు ఆడియోఫంక్షన్‌కి యాంకర్ సుమ వేదికసాక్షిగా రెండుసార్లు ఆహ్వానించినా అక్కడే వున్నప్పటికీ వేదికపైకి రాకపోవడం గమనార్హం. ప్రధాన వేదికకు కూతవేటు దూరంలో విఐపీలకోసం ఏర్పాటుచేసిన లాన్‌లో ఒకమూల చాలా నిశ్శబ్దంగా ఆడియో ఫంక్షన్లో కలుగచేసుకోకుండా చిత్రబృందం వెనుతిరిగాక ముగింపుసభకు అధ్యక్షత వహించి జిల్లా ఉనికిని, మనుగడను కాపాడారు.ప్రజల మన్ననలు పొందారు.






లంబసింగిలో పర్యాటకుల సందడి

చింతపల్లి, న్యూస్‌లీడర్: ఆంధ్రా కాశ్మీర్‌గా పిలువబడే లంబసింగిలో ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. చలి కాలం ప్రకృతి సోయగాలకు కేరాఫ్ లంబసింగి. ఈ ప్రాంతం సముద్రమట్టానికి 3వేల అడుగుల ఎత్తులో ఉంది. దట్టంగా కమ్ముకుంటున్న పొగ మంచు ఉదయం 10 గంటల అయినా తగ్గలేదు. ప్రకృతి ఒడిలో పచ్చని కొండల మధ్య ప్రశాంత వాతావరణం లంబసింగిలో చోటుచేసుకుంది. నడిచేవారికి సైతం గుర్తు పట్టలేనంతగా మంచు కురిసింది. మంచుని ఆస్వాదించేందుకు మన్య ప్రాంతానికి భారీ ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. దీంతో లంబసింగి ప్రాంతం ఆదివారం కిటకిటలాడింది. దట్టమైన మంచు, ఆ మంచు తడితొనే పండే పంటలు, అందంగా ఎర్రటి పళ్లతో గుత్తులు గుత్తులుగా ఉండే కాఫీ పండ్లు అందాలు, జాలువారుతున్న జలపాతాలను వీక్షించేందుకు మైదాన ప్రాంతాల నుండి మన్య ప్రాంతానికి పర్యాటకులు తండోపతండాలుగా వచ్చారు. చలి కోసం కొంత మంది మంటలు వేసుకొని అక్కడే ఉన్నారు.

వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే

శ్రీకాకుళం: అనంతపురం టీడీ పీ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీకాకుళం జిల్లా లో పాదయాత్ర చేస్తున్న పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి.. ఆయన సమక్షంలో గురునాథ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా గురునాథ్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి.. వైఎస్ జగన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గురునాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చంద్ర బాబు పాలనలో ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలే తప్ప ప్రజలెవరూ సంతోషంగా లేరని అన్నారు. ప్రత్యేక హెూదా కోసం మొదటనుంచీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంటే.. చంద్ర బాబు మాత్రం పూటకో మాట మార్చారని, నాలుగున్నరేళ్లుగా దోచుకోవడం తప్ప రాష్ట్రాభివృద్ధికి ఆయన చేసిందేమీ లేదని అన్నా రు. పోలవరం ప్రాజెక్టు పనుల్లో పునాది నిర్మాణం పూర్తికాకపోయినా.. అక్కడకు వెళ్లి పదిసార్లు ఫోటోలకు పోజులిచ్చి చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

ప్రముఖ కన్నడ నటుడు లోకనాథ్ కన్నుమూత



బెంగళూరు: సీనియర్ కన్నడ నటుడు లోకనాథ్(91) కన్నుమూశారు. సోమవారం మధ్యా హ్నం 12 గంటల సమయంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని రవీంద్ర కళాక్షేత్ర ప్రాంగణంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. ఈరోజు సాయంత్రం 4 గంటలకు బాణశంకరి ప్రాంతంలో అంత్యక్రి యలు నిర్వహించనున్నట్లు కుటుంబీ కులు తెలిపారు. దాదాపు 650 చిత్రాలు, వెయ్యి నాటకాల్లో లోక్నాథ్ నటించారు. 1970లో 'సంస్కార' అనే చిత్రంతో ఆయన కన్నడ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఈ సినిమా ఆయనకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టింది. అభిమానులు ఆయన్ను 'అంకుల్' అని సంబోధిస్తుంటారు. ఆయన చివరగా నటించిన చిత్రం 'భీమతీరదల్లి'.

ఏపీఎస్‌ఆర్టీసీలో సమ్మె సైరన్




అమరావతి: ఏపీఎస్‌ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘమైన ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సురేంద్రబాబును యూనియన్ నేతలు సోమవారం కలిసి నోటీసును అందజేశారు. 50 శాతం వేతన సవరణతో పాటు అలవెన్సులను వందశాతం పెంచాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని నోటీసులో పేర్కొన్నారు. సంస్థ నష్టాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆర్థికసాయం అందించాలని, పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. సమ్మెకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్డబ్ల్యూఎఫ్) మద్దతు ప్రకటించింది.

జీపు బోల్తా పడి నలుగురి మృతి

భువనేశ్వర్: ఒడిశాలోని రాయగఢ జిల్లా కాశీపూర్ సమీపంలోని తొయాపుట్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. జీపు బోల్తా పడిన ఘటనలో నలుగురు మృతి చెందారు. ప్రమాద స్థలిలోనే ముగ్గురు మృతిచెందగా.. రాయగఢ ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు ప్రాణాలు కోల్పోయారు. రాయగఢలోని చౌయితి ఉత్సవాల్లో పాల్గొని వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

కొత్త ఏడాదిలో అంతా శుభమే జరగాలి: చంద్రబాబు



అమరావతి: కొత్త ఏడాదిలో అందరికీ శుభమే జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తిరుగులేని శక్తిగా ఎదగాలన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసేలా అభివృద్ధిలో పరుగులు పెట్టాలన్నారు. నీరు- ప్రగతి పురోగతిపై కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో సోమవారం ముఖ్యమంత్రి టెలీకా న్ఫరెన్స్ నిర్వహించారు. పంటల బీమాపై రాష్ట్ర ప్రభుత్వ వాటాను వెం టనే విడుదల చేసేలా కేం ద్రంపై ఒత్తిడి తేవాలని అధికా రులకు సూచించారు. రాష్ట్రంలో కౌలురై తులకు పెట్టుబడికి ఇబ్బంది లేకుండా చేశామని, ఐదు వేల మంది కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వడం దేశంలోనే ఒక చరిత్ర అని అన్నారు. ఈ సందర్భంగా 2018లో జరిగిన అభివృద్ధిని వివరించిన సీఎం.. 2019లో చేయాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. 2018లో చేసిన కృషికి 2019లో ఫలితాలు వస్తాయన్నారు. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 11.2 శాతం వృద్ధి సాధించామని, వివిధ రంగాల్లో 675కి పైగా అవార్డులు సాధిం చామని చెప్పారు. కృషి కల్యాణ్ యోజనలో విజయనగరం, విశాఖ, కడప జిల్లాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు.

సరిహద్దులో చొరబాటు కుట్ర

తిప్పికొట్టిన భారత్ దళాలు



శ్రీనగర్: జమ్ముకశ్మీర్లో సరిహద్దుల నుంచి భారత్లోకి అక్రమంగా ప్రవేశించేందుకు పాకిస్థాన్ దళాలు ప్రయత్నించగా భారత సైనికులు తిప్పికొట్టారు. నాగౌమ్ సెక్టార్లో ఎల్‌ఓసీ వద్ద భారత సైనికుల పోస్టపై దాడులు చేసేందుకు పాకిస్థాన్ బార్డర్ యాక్షన్ బృందం(పాక్ బీఏటీ) ప్రయత్నించింది. దీంతో వెంటనే స్పందించిన మన బలగాలు ఎదురు దాడికి దిగి పాక్కు చెందిన ఇద్దరు చొరబాటుదారులను మట్టుబెట్టారు. మృతుల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, పాక్లో తయారైన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మీ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారీ దాడికి కుట్ర పన్ని చొరబాటుకు యత్నించారని అధికారులు భావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యం లో సైనికులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిం చారు. చొరబాటుదారులు సాధారణ పాకిస్థాన్ సైనికులు ధరించే దుస్తులు ధరించి ఉన్నారని.. ఎల్‌ఓసీ వెంబడి ఉన్న దట్టమైన అడవుల గుండా భారత్లోకి ప్రవేశించాలని ప్రయత్నించారని తెలిపారు. వారి కదలికలను గమనించి మన సైనికులు వెంటనే కాల్పులు ప్రారంభించారని.. రాత్రం తా కాల్పులు కొనసాగాయని వెల్లడించారు. చొరబాటుకు యత్నించిన మరికొందరు తప్పించుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. భారత సరి హద్దు రక్షణ దళం కూడా కొందరు చొరబాటుదారులను చూసిందని తెలిపారు. చొరబాటుదారుల మృతదేహాలను తీసుకెళ్లాలని పాకిస్థాన్ సైన్యానికి సమాచారం ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కాల్పులు జరుగుతున్న సమయంలో పాక్ ఆర్మీ ఈ చొరబాటుదారులకు పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పారు. సకాలంలో స్పందించి చొరబాటుదారుల కుట్రను భగ్నం చేసినందుకు ఆర్మీ అధికారులు సైనికులను ప్రశంసించారు.

తిరుపతిలో కాజల్ సందడి




తిరుపతి : నగరంలో ప్రముఖ సినీ నటి కాజల్ అగర్వాల్ సందడి చేశారు. సోమవారం ఉదయం తిరుపతిలోని నూతన వస్త్ర దుకాణాన్ని నటి కాజల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తిరుపతి లాంటి ఆధ్యాత్మిక క్షేత్రంలో నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించడం సంతో షంగా ఉందన్నారు. తన పెళ్ళి ఇప్పుడే కాదని..పెళ్ళి చేసుకునేటప్పుడు అందరికీ చెబుతానని చెప్పారు. ప్రస్తుతం తెలుగులో, తమిళంలో ప్యారిస్ సినిమాలోను, దర్శకుడు తేజతో సీత సినిమాలోనూ నటిస్తున్నానని నటి కాజల్ పేర్కొన్నారు.

సంత్‌నిరంకారీ క్షమాయాచన దివస్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఋషికొండ సమీపంలోని వాడపాలెం నిరంకారీ మిషన్ స్థలంలో క్షమా యాచన దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ సంయోజకులు ప్రేమ్‌జీ మిరిపురి అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా సుధీక్షాజీమహారాజ్ ప్రజలకు సందేశమిచ్చారు. సేవాదళ్ సభ్యులు ఎటు వంటి అహం కారంలేకుండా ప్రేమతో, వినమ్రతతో భక్తులకు, దేశవిదేశాలలో ఏ విపత్తు వచ్చినా సేవలం దించాలన్నారు. సంత్ నిరంకారీ మిషన్ ఆధ్యాత్మిక సంస్థ అని జీవాత్మను పరమాత్మతో యోగం చేయడం, మనిషి దు:ఖానికి కారణమని ఆనందానికి అవరోధా నికి కారణమని అన్నారు. జ్ఞానాన్ని దేశవిదేశాలల్లో అందిస్తూ ప్రతి నవంబర్ నెలలో సంత్ నిరంకారీ సమావేశం హరియాణాలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాతాజీ సుధీక్షాను దర్శించడానికి దేశ విదేశాలనుంచి భక్తులు తరలి వచ్చారు. ఈ సమా గమంలో పాల్గొనే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలుగకుండా, నమ్రత, వినయ విధేయలతో సేవలం దించారు. ప్రతిసంవత్సరం క్షమాయాచన సత్సంగ్ తరువాత నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంచాలక డివిరాజు(రవిజీ), ఉపసంచాలక్ రాజ్ వీర్‌జీ, సత్యనారాయణరాజు, పివిరావు, ఋషికొండ అప్పారావు, సురేంద్ర, రత్నకార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిష్టాత్మకమైన ఉమ్మడి హైకోర్టును రెండుగా విభజించారు. నవ్యాంధ్రలో హైకోర్టు కార్యకలాపాలు జనవరి 1తేదీ నుంచి ప్రారంభమౌతాయి. దీనికి సంబంధించి తరలింపు కార్యక్రమం సోమవారం హైదారాబాద్ హైకోర్టు ప్రాంగణంలో కనిపించింది. పెద్ద సంఖ్యలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి బరువెక్కిన హృదయాలతో పయనమయ్యారు. వారికి వీడ్కోలు పలుకుతూ తెలంగాణ న్యాయమూర్తులు, న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. నవ్యాంధ్ర తొలి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.





లీడర్
సంచలన వార్తా పత్రిక

చూడచక్కని ... మట్టిపాత్రల ఎగ్జిబిషన్



- మైమరిపించిన అద్భుత కళాఖండాలు
- విశాఖ ఉత్సవ్‌కు ప్రత్యేక ఆకర్షణ
- నిత్యం ఉపయోగించే ప్రతీ వస్తువు అందుబాటులోకి
- స్టాల్ వద్ద క్యూ కట్టిన వినియోగదారులు
- కళాకారులకు పలువురు అభినందనలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అంతరించిపోతున్న మట్టిపాత్రల వినియోగానికి ఆ కళాకారులు పునర్జన్మ ప్రసాదించారు. మనం ఇంట్లో వాడే ప్రతి వస్తువుకు పునర్‌సృష్టి చేసి, చూపరులను కట్టిపడేసాలా అద్భుతంగా రూపొం దించిన మట్టిపాత్రలు అంగట్లో హాట్ కేక్‌ల్లా అమ్మకాలు జరిగాయి. మూడు రోజులు నగరంలో నిర్వహించిన విశాఖ ఉత్సవ్ వేదికగా వీఎంఆర్‌డీఏ సెంట్రల్ పార్కులో విజయ నగరం పట్టణంలోని ఖాదర్‌నగర్ బాబామెట్ట ప్రాంతానికి చెందిన వెలుగు వృద్ధాశ్రమానికి చెందిన కళాకారులు చేతిలో సృష్టించబడిన పలు మట్టి వస్తువులు వారి కళా నైపుణ్యానికి అద్దం పట్టింది. ఓ వైపు సమాజ హితం, మరో వైపు తమ కళా చాతుర్యం, అన్నివర్గాల ప్రజలకు అందు బాటులో వుండేలా పలు మట్టిపాత్రలను ఈ ఎగ్జిబిషన్‌లో నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇందులో మనం ప్రతి రోజూ ఇంట్లో వాడే వస్తువులతో పాటు, ఇంటిని మరింత అందంగా చూపించగలిగే పలు గృహోపకరణాలు కూడా ఇక్కడ లభ్య మయ్యాయి. పూర్తిగా ఈ వస్తువులు కాలుష్య రహితంగా మట్టితోనే చేసి నప్పటికీ, ఇవి మట్టి వస్తువులు అని గ్రహించ లేనంత అందంగా చూడముచ్చటగా కళాకారులు ఆయా వస్తువులను తీర్చిదిద్దారు. అందమైన కళాకృతులు ఈ స్టాల్ వద్ద దర్శనం ఇవ్వడంతో ఉత్సవాలు తిలకించేవారి కళ్లన్నీ ఈ స్టాల్‌పైనే పడింది. ఇక్కడ పురాణాలల్లోని మందిరాల్లో కనిపించే అందమైన కళాకృతులు, రాజప్రసాదాలు నీటి కూజాలు, పూల కుండీలు, దీప కలశాలు, చిన్న, చిన్న ప్రమిదలు... ఇలా అన్ని విధాలైన మట్టి వస్తువులను నిర్వా హాకులు ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశారు. అలాగే చిన్నపిల్లలు ఆడుకునే ఆట వస్తువులు, మహిళలకు అత్యంత ఆకర్షించే అనేక వస్తువులు ఇక్కడ లభ్యమయ్యాయి. దీంతో అక్కడకు వచ్చినవారంతా పెద్ద ఎత్తున ఆయా వస్తువులు కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. మట్టిపాత్రలు ఆకర్షణతో పాటు ధరలు కూడా అందు బాటులోనే వుండడంతో పేద, ధనిక తేడా లేకుండా ఆయా వస్తువులను కొనుగోలు చేశారు. మూడు రోజులుపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో 'మట్టి పరికరాల' స్టాల్ అత్యంత ఆదరణ పొందిందనడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఆ స్టాల్ ఏర్పాటుచేసింది కూడా సామాజిక స్పృహతోనే వృద్ధాశ్రమలో వుండేవారే వీటిని ఏర్పాటు చేయడం, తమ కళాఖండాలను విక్రయించడం ద్వారా ఆయా కళాకారులకు ఆర్థికంగా, కళాత్మ కంగా వారికి ప్రోత్సహించే అవకాశం ఈ ప్రదర్శన ద్వారా లభించిందనే చెప్పాలి. ఈ స్టాల్‌నుపరిశీలించిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు సైతం కళాకారులను, నిర్వాహులను శభాష్ అన్నారు. ఈ స్టాల్ ఆదర్శనీయ మైనదని, కళాకారుల నైపుణ్యం ప్రదర్శించేందుకు మరింత అవకాశం ఇవ్వాలన్న వాదన సర్వత్రా వినిపించింది. వీఎంఆర్‌డీఏ కమిషనర్ బసంత్ కుమార్, వీఎంఆర్‌డీఏ సెక్రటరీ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ హరిప్రసాద్, రైటర్స్ అకా డమీ చైర్మన్ వి. వి. రమణమూర్తి, పలువురు నగర ప్రముఖులు, జీవీఎంసీ, వీఎం ఆర్‌డీఏ, వివిధశాఖల అధికారులు ప్రత్యేకంగా ఈ స్టాల్‌ను సందర్శించి కళాకారులను అభినందించారు. మున్ముందు మరిన్ని ప్రదర్శనలు నిర్వ హించాలని ఆకాం క్షిస్తూ, సహకరించిన వినియోగదారులను కూడా వారు అభినందించారు.







'బారసాల' వీడియోకి ఐదులక్షల వీక్షకులు





యూట్యూబ్‌లో రకరకాల వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి. బాగా తెలిసిన రాజకీయ నాయకుల, సినీ తారల వీడియోలు వేలల్లోను, లక్షల్లోను ఉంటే ఒక చిన్నపాప బారసాల వీడియో నెటిజన్ల దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించి, వీక్షకులసంఖ్య ఐదులక్షల వీక్షకులను దాటి ఇంకా వేగంగా పెరుగుతోంది. విశాఖ చెందిన డాక్టర్ గాడేపల్లి సుందర్, శ్రావణి దంపతుల పుత్రిక 'అక్షర గాడేపల్లి' బాలసార వీడియో ఒక ఏడది కాలంలోనే ప్రపంచమంతా ఆకర్షణగా నిలిచి రోజుకు క్రొత్తగా 1000-1500 మందిని చూసేలా చేస్తోంది. 'బాలసాల' అని సెర్చ్‌చేసిన ఈ పాప వీడియో ముందుగా వచ్చి అత్యధికులు చూసిన వీడియోగా గుర్తింపు పొందడం విశాఖ వాసులకు నూతన సంవత్సర కానుకగా అనిపిస్తోంది.

జర్నలిస్టులే సమాజానికి వారధులు

ఘనంగా వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం క్యాలెండర్.. డైరీ ఆవిష్కరణ

హాజరైన పలువురు ప్రముఖులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమాజంలో జర్నలిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారని వారితోనే ఆరోగ్య వంతమైన సమాజానికి అవకాశం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్వై దొర అన్నారు. సోమవారం వైజాగ్ జర్నలిస్టు ఫోరం వినోద్ వేదికలో జర్నలిస్టులకు సంబంధించిన 2019 క్యాలెండర్ డైరీని పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దొర మాట్లాడుతూ ఏడాది పొడుగునా అనేక కార్యక్రమాలు నిర్వహించిన వైజాగ్ జర్నలిస్టు ఫోరంసేవలు అభినందనీయం అన్నారు. 2019లో కూడా ప్రజా సమస్యలపై జర్నలిస్టులు, పూర్తిస్థాయిలో స్పందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కే కే రాజు, యూత్ విభాగం అధ్యక్షులు కొండ రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టులు సేవలను ప్రశంసించారు.





ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తున్నది జర్నలిస్టులు మాత్రమే నన్నారు. దేశాభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి, నగరాభివృద్ధి ఇలా ఏదైనా జర్నలిస్టులు కృషితో సాధ్యపడుతుందన్నార. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, అందరి సహకారంతోనే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం కార్యదర్శి ఎస్ దుర్గారావు మాట్లాడుతూ రెండు నుంచి ఏడు వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నమని పేర్కొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**